TIMES OF VARTHA (29-12-23)ff_times of varha main (13-2).qxd 12/28/2023 6:29 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | గురువారం, 28 - డిసెంబర్- 2023 | సంపుటి : 16 | సంచిక : 174 | పేజీలు 08 | వెల : 6/-

మాది ప్రజా ప్రభుత్వం

గడీల పాలనను గ్రామాలకు తెచ్చాం

పకడ్బందీగా ఆరు గ్యారంటీల అమలు చేసి తీరుతాం

అభయ హస్తం లోగో, పోస్టర్, ధరఖాస్తు ఫారం ఆవిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి

నేటి నుంచి జనవరి 6 వరకు దరఖాస్తుల స్వీకరణ

అన్ని గ్రామాలు, పట్టణాల్లో సభలు

రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

టీఎస్‌పీఎస్సీకి త్వరలో చైర్మెన్ నియామకం

డిసెంబర్ 2024 వరకు రెండు లక్షల ఉద్యోగాల భర్తీ

మేడిగడ్డపై న్యాయ విచారణ

కేటీఆర్ దోచుకున్న లక్ష కోట్లు కక్కిస్తాం : అభయ హస్తం లోగో, పోస్టర్, ధరఖాస్తు ఫారం ఆవిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నిస్సహాయులకు సహాయం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం.. సుదూర ప్రాంతాల నుంచి ప్రజాభవన్‌కు వచ్చి ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు ఇస్తున్నారు.. గత పదేళ్లలో ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో లేదు.. అందుకు ప్రజావాణీలో వచ్చిన 24 వేల ఫిర్యాదులే ఉదాహరణ.. గత సర్కార్ హాయంలో ప్రజలు తమ సమస్యలపై ప్రభుత్వం దగ్గరకు వస్తే గడీలు అడ్డుగోడలుగా ఉండేవి.. కానీ ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల వద్దకు నడిచి వెళ్తోంది. ప్రతి మండలాన్ని రెండు గ్రూపులుగా విభజించి ఒక గ్రూపునకు ఎంఆర్వో, మరో గ్రూపునకు ఎంపీడీవోను ఇన్‌చార్జిగా నియమించాం.. ప్రతీ అధికారి రోజుకు రెండు గ్రామాలను సందర్శించి గ్రామ సభల నిర్వహణను పర్యవేక్షిస్తారు.. జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాల్లో దరఖాస్తు స్వీకరణకు కౌంటర్లు పెంచుతున్నాం. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లోనూ దరఖాస్తులు స్వీకరించే సదుపాయాన్ని కల్పిస్తున్నాం.. జనవరి ఆరు తర్వాత కూడా దరఖాస్తులు స్వీకరిస్తారు. గడువు తరువాత ఎంపీడీవో, ఎంఆర్వో కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఎవరూ ఆందోళన చెందొద్దు.. రేషన్ కార్డులు లేని వారి దరఖాస్తును కూడా స్వీకరిస్తాం.కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ.. గ్రామ సభల్లో అన్ని రకాల దరఖా స్తులను స్వీకరిస్తాం.. జనవరి 7 లోపు లబ్దిదారుల వివరాలను సేకరిస్తాం" అని సీఎం వివరించారు. మహాలక్ష్మి పథకంతో ఇబ్బందులు పడుతున్న ఆటో డ్రైవర్లకు త్వరలో ఆర్థిక సహాయం ప్రకటిస్తామని తెలి పారు. మేడిగడ్డ ప్రాజెక్ట్‌పై విచారణ కోనసాగుతోందని, దోషులెవరిని వదలబోమని హెచ్చరించారు. రైతు బంధుపై ఎలాంటి సీలింగ్ పెట్టే ఆలోచన ప్రస్తుతానికి లేదనీ, మంత్రి వర్గంలో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ డిసెంబర్ 20వ తేదీ నుంచి మార్చి 30వ తేదీ వరకు విడతల వారీగా రైతు బంధు డబ్బులు జమ చేస్తూ వచ్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు ఎందుకు గారు గారు చేస్తున్నారంటూ కేటీఆర్, హరీశ్‌లను ఉద్దేశించి చురకలు అంటించారు. అర్హులైన ప్రతి రైతుకు రైతు బంధు పథకం డబ్బులు జమ అవుతాయని స్పష్టం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన రాష్ట్ర వాటా కోసం ప్రధానితో పాటు ఎవరినైనా కలవడానికి సిద్దంగా ఉన్నామనీ, తమకు బేషజాలు లేవని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను దివాళా తీయించిందని, దాన్ని అధిగమించేందుకు దుబారాను తగ్గించడంతో పాటు ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తామని తెలిపారు. మీడియా కోసం సచివాలయంలో ప్రత్యేక గదిని కేటాయించనున్నట్టు తెలిపారు. ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ప్రకటించారు.

కేసీఆర్ కుటుంబం ప్రజల రక్తాన్ని దోచుకుంది

కేసీఆర్ కుటుంబం ప్రజల రక్తం పిండి ఆస్తులు సంపాదించిందని సీఎం ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు ఉపయోగపడే భవనాలను కూల్చి కమీషన్ల కోసం కొత్తవి కట్టారని దుయ్యబట్టారు. దాన్ని ఆస్తులు సృష్టించడంగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. ప్రజావాణిలో న్యాయం జరగలేదంటూ ఓ మహిళకు మాజీ మంత్రి కేటీఆర్ రూ.లక్ష అందించారని ప్రచారం చేసుకుంటున్నారనీ, అయితే ఆ మహిళకు లక్ష రూపాయలు ఇప్పించడంలో ప్రజావాణి విజయవంతమైందని సీఎం అన్నారు. కేటీఆర్ దోచుకున్న లక్ష కోట్లల్లో లక్ష రూపాయలే పంచారనీ, మిగతా డబ్బులు కక్కిస్తామని అన్నారు. 22 కొత్త ల్యాండ్ క్రూజర్ వాహనాలు కొని విజయవాడలో దాచిపెట్టారని విమర్శించారు. తమ ప్రభుత్వం చుట్టూ షాడో టీంలను ఏర్పాటు చేసిందని చెప్పారు. ఓటమి జీర్ణించుకోలేక కేటీఆర్ పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఐటీఐఆర్, సైనిక్ స్కూల్ గురించి అడగని వినోద్ కుమార్ బుల్లెట్ ట్రైన్ గురించి మాకు నీతులు చెబుతున్నారని విమర్శించారు.

త్వరలో జాబ్ క్యాలెండర్

ఎన్నికల ముందు తెలంగాణ

మిగతా 8లో..

ఉత్తరాది నుంచి చలిగాలులు

పెరుగుతున్న చలి

హైదరాబాద్,డిసెంబర్27 : రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు అంతకంతకూ పడిపోతున్నాయి. ఉత్తరాది నుంచి తెలంగాణలోకి బలమైన గాలులు వీస్తున్నాయని, దీంతో రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మరో రెండ్రోజుల పాటు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని అధికారులు తెలిపారు. రాత్రిపూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయని, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత అధికంగా ఉందని పేర్కొన్నారు. జనవరి ఒకటో తేదీ తర్వాత చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంటుందని వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. మరో వైపు హైదరాబాద్ శివారులో చలిపులి పంజా విసురుతోంది. ఉదయం పూట బయటకు రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. చలి తీవ్రత పెరగటంతో చిన్నారుల్లో నిమోనియా సహా పలు రకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి గవదబిళ్లల సమస్యలతో చిన్నారులు భారీగా ఆసుపత్రుల్లో చేరుతున్నారని చెప్పారు.

ఐపిఎస్ నవీన్ కుమార్ అరెస్ట్

మాజీ ఐఎఎస్ ఇంటిని సొంతం చేసుకునే యత్నం

హైదరాబాద్,డిసెంబర్27 :ఈ మధ్య కొంతమంది పోలీసులపై తీవ్ర ఆరో పణలు, విమర్శలు వస్తున్నాయి. కొందరు భూకబ్జా కేసుల్లో ఇరుక్కుం టున్నారు. మరికొందరు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇంకొం దరు మాత్రం ఇల్లీగల్ పనులు చేస్తూ పోలీస్ శాఖకే మచ్చ తీసుకొస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఈ తరహా ఘటనలకు సంబంధించి.. చాలామంది పై స్థాయి నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు ఆరోపణలు, విమర్శలు వచ్చి.. సస్పెండ్ కు గురయ్యారు. తాజాగా మరో పోలీసు అధికారిపై ఆరోపణలు రావడంతో ఆయన్ను అరెస్ట్ చేశారు. పోలీస్ అకాడమీ ఎస్పీ నవీన్ కుమార్ ను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. రిటైర్డ్ ఐఏఎస్ భన్వర్ లాల్ ఫిర్యాదుతో ఐపీఎస్ నవీన్ కుమార్ ని అదుపులోకి తీసుకుని.. సీసీఎస్ పోలీసులు అన్ని కోణాల్లోనూ విచారిస్తున్నారు. హైదరాబాద్ బేగంపేటలో రిటైర్డ్ ఐఏఎస్ భన్వర్ లాల్ ఇంట్లో కొంతకాలం నుంచి ఎస్పీ నవీన్ కుమార్ అద్దెకు ఉంటున్నారు. ఫేక్ డాక్యుమెంట్స్ క్రియేట్ చేసి.. తమ ఇళ్లను సొంతం చేసుకో వాలని ఎస్పీ నవీన్ కుమార్ ప్రయత్నం చేస్తున్నారని ఉన్నతాధికారులకు భన్వర్ లాల్ ఫిర్యాదు చేశారు. దీంతో సీసీఎస్ పోలీసులు రంగంలోకి దిగి.. ఎస్పీ నవీన్ కుమార్ ను అదుపులోకి తీసుకుని.. విచారిస్తున్నారు.

ప్రజాపాలనకు నోడల్ అధికారులు

ఉమ్మడి జిల్లాలకు సీనియ్ ఐఎఎస్ నియామకం

హైదరాబాద్,డిసెంబర్27 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన' కార్యక్ర మానికి ఐఏఎస్ అధికారులను నోడల్ అధికారులుగా నియమి స్తూ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాల వారీగా నోడల్ అధికారులను నియమించారు. డిసెంబరు 28 నుంచి జనవరి 6వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించనున్న విషయం తెలిసిందే.ఉమ్మడి జిల్లాల వారీగా నోడల్ అధికారులు బాధ్యతలు నిర్వహిస్తారు. హైదరాబాద్ - కె.నిర్మల, వరంగల్ - వాకాటి కరుణ, కరీంనగర్ - శ్రీదేవసేన, మహబూబ్‌నగర్ - టి.కె.శ్రీదేవి, ఖమ్మం - ఎం.రఘునందన్ రావు.రంగారెడ్డి - ఇ.శ్రీధర్, మెదక్ - ఎస్.సంగీత, ఆదిలాబాద్ - ఎం. ప్రశాంతి, నల్గొండ - ఆర్.వి.కర్ణన్, నిజామాబాద్ - క్రిస్టినాను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం

పలుచోట్ల భారీగా పట్టివేత

8లో..

అధైర్య పడకండి.. అన్ని విధాలుగా అండగా ఉంటా

ఆప్తులను కోల్పోయిన వారికి కెటిఆర్ పరామర్శలు

రాజన్న సిరిసిల్ల,డిసెంబర్27 : 'అధైర్య పడకండి.. అన్ని విధాలుగా అండగా ఉంటా' అని ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ భరోసానిచ్చారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, గంభీరావుపేట మండలాల్లో పర్యటించారు. కొత్త జంటలను ఆశీర్వదిస్తూ, ఆప్తులను కోల్పోయిన కుటుంబాలను పరామర్శిస్తూ, గ్రామాల్లోని పలువురిని పలకరించారు. వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనారోగ్యంతో ఉన్న వారిని దవాఖానలో చేర్పించి బాగుచేస్తానని ధీమానిచ్చారు. హైదరాబాద్ నుంచి బయల్దేరిన కేటీఆర్ ఉదయం 11.30 గంటలకు ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లికి చేరుకున్నారు. సోషల్ మీడియా కార్యకర్త సాయికృష్ణ వివాహం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అక్కడి నుంచి బొప్పాపూర్‌కు చేరుకుని ఇటీవల వివాహం చేసుకున్న ప్రశాంత్‌రెడ్డి, అఖిల దంపతులను ఆశీర్వదించారు. అనంతరం రెడ్డి సంఘం మండలాధ్యక్షుడు గుండాడి వెంకటరెడ్డి నివాసానికి చేరుకుని నాలుగు రోజుల క్రితం వివాహం చేసుకున్న నరేశ్‌రెడ్డి, చందన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎల్లారెడ్డిపేటలో నూతనంగా నిర్మించిన సహకార సంఘ భవనాన్ని సందర్శించారు.

మిగతా 8లో..

ఆరు గ్యారెంటీల అమలు కోసమే ప్రజాపాలన

- రేషన్ కార్డు లేకున్నా దరఖాస్తు చేసుకోవచ్చు
- ప్రజాపాలనపై అవగాహనలో మంత్రి ఉత్తమ్

కరీంనగర్,డిసెంబర్27 : ఆరు గ్యారంటీలు ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేయాలన్న లక్ష్యంతో ప్రజాపాలన నిర్వహిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు గ్రామ పంచాయతీల్లో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. కొత్త రేషన్ కార్డులపైనా నిర్ణయం తీసుకుంటామన్నారు. రేషన్ కార్డులు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులకు ప్రజాపాలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్ చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, నాలుగు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు హాజరయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని ఎత్తిపోతల పథకాలపై దృష్టి పెడుతానని చెప్పారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. మేడిగడ్డలో జరిగిన అవకతవకలపై పరిశీలించేందుకు డిసెంబర్ 29వ తేదీన వెళ్తున్నామని తెలిపారు. 39 రూపాయలకు కిలో చొప్పున బియ్యం కొనుగోలు చేసి.. రూపాయికే అందిస్తున్నామన్నారు. ఆ బియ్యం నాణ్యత మరింత పెరగాలని కోరుకుంటున్నామని చెప్పారు. రేషన్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిద్దిపేటజిల్లాలోని హుస్నాబాద్‌లో ప్రజాపాలనపై నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. 28 నుంచి జనవరి 6 వరకు జరిగే ప్రజా పాలన విజయవంతం చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రతీ కుటుంబానికి అందేలా దరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే అందిస్తుందని చెప్పారు. అప్పులపై స్వేద పత్రం విడుదల చేసిన బీఆర్ఎస్ నాయకులు, ముందు కల్వకుంట్ల కుటుంబ ఆస్తులపై సౌధ పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్ దారులకు ప్రతీ నెల ఒకటవ తేదీ నుండి ఐదో తేదీలోపు జీతాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోబోతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 28-12-2023

తెలంగాణ ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ కోసం 60 ఏళ్ల పోరాటం, పదహారేండ్ల నిర్మాణాత్మక పోరాటం, ఆరేండ్ల వెల్లువల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ప్రాంతంలో అన్ని వర్గాలు పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని అసమాన త్యాగాలు జైలు లాఠీచార్జిలు , విద్యార్థి బలిదానాలతో తెలంగాణ సాధించాము .సాధించిన తెలంగాణలో సంవత్సరాలుగా జీవితాలు దార పోసారని అలాంటి ఉద్యమకారుల సంక్షేమం కోసం ఉద్యమ నాయకుడైన కెసిఆర్ పట్టించుకోలేదనిప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు విమర్శించారు . నేటికీ అనేక మంది ఉద్యమకారులు కేసులతో కోర్టు చుట్టు తిరుగుతున్నరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులపై కేసులు ఎత్తివేసి వారి సంక్షేమ కోసం ఒక సంక్షేమ బోర్డును ఏర్పాటుచేసి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన సూచన చేశారు. ఉద్యమకారులకు ఇచ్చే ఇళ్ల స్థలాలలో అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయనని ప్రెస్మీట్లో అన్నారు. మార్చి 34 5 తారీకులలో ఖమ్మంలో మూడు విప్లవ పార్టీల ఐక్యత మహాసభ నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభకు వేలాదిమంది రైతు కూలీలు హాజరవుతున్నారని వివరించారు ఈ ఐక్యత మహాసభలను జయప్రదం చేయాలని కోరారు ఆరు గ్యారెంటీలు అమలకు లేనిపోని కోరలు పెట్టి పేదలకు అన్యాయం చేయవద్దని సాచిరేషన్ పద్ధతిలో పేదలందరినీ, అర్హతలును అందరినీ పూనుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అకాల వర్షానికి నష్టపోయిన

రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన సందర్భంగా సూచన చేశారు కెసిఆర్ నియంతృత వైఖరికి వ్యతిరేకంగా తెలంగాణలో గడిచిన ఎన్నికల్లో ఒక్కసారి కూడా కాంగ్రెస్కు ఓటు వేయునవారు చాలామంది ఈసారి కాంగ్రెస్కు ఓటేశారని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రజాస్వామ్యంగా వ్యవహరించాలని కోరారు. విలేకరుల సమావేశంలో ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్ జిల్లా నాయకులు కొల్లేటి నాగేశ్వరరావు ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ డివిజన్ నాయకులు రాయల రవికుమార్, శోభ పిడిఎఫ్యూ జిల్లా కార్యదర్శి బి వెంకటేష్ హరీష్ తదితరులు పాల్గొన్నారు ..

అభయ హస్తం కార్యక్రమంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా నేటి నుండి ప్రారంభించే అభయ హస్తం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి కోరారు. బుధవారం బోధన్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో బోధన్ ఆర్డీవో రాజాగౌడ్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. గత 10ఏళ్ల నుండి తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కున్నారని, అందరి సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా గ్రామ, వార్డు సభలు నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించి ప్రజలకు సహకరించాలని కోరారు. బోధన్ ఆర్డీవో రాజాగౌడ్ మాట్లాడారు. అభయ హస్తం కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు. ప్రజలతో అమర్యాదగా ప్రవర్తించి నట్లైతే ఆ అధికారిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కిరణ్ కుమార్, ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపిడీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేసుల్లో వాహనాలు చిక్కితే అంతే సంగతి..?

ఏళ్ల తరబడి వేలం వేయని వాహనాలు...

పట్టించుకోని పోలీస్ అధికారులు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

తప్పుడు పనులు చేస్తూ ఏదైనా వాహనం పోలీసులకు చిక్కిందా..? ఇక దానిపై ఆశలు వదులు కోవా ల్సిందేనా..!ఎందుకంటే జరుగుతున్న పరిణామాలు అలానే కనిపిస్తు న్నాయి.బోధన్ పట్టణ, రూరల్ పోలీసు స్టేషన్లలో 50 వాహనాలు ఏళ్ల తరబడి ఎండకు ఎండుతూ,వానకు తడుస్తూ తుప్పు పడుతున్నాయి.వీటిని అటు యజ మానులు తీసుకు వెళ్లక ఇటు పోలీసులు వేలం వేయక కొత్త వాహనాలు సైతం ఆనవాళ్లు లేకుండా పోతున్నాయి.అక్రమంగా బియ్యం, ఇసుక, మద్యం తర లిస్తుండగా పట్టుబడిన, యాక్సిడెంట్లు, చోరీ కేసుల్లో దొరికిన వాహనాలు పదుల సంఖ్యలో ఉన్నాయి.పోలీస్ స్టేషన్ ఆవరణ అంతా లారీలు, ఆటోలు, ట్రక్కు ఆటోలు,ద్విచక్ర వాహనాలతో నిండి పోయింది.కేసు ఫైల్ అవడంతో సీజ్ అయిన వాహ నాలను వది లేసుకునే పరిస్థితి.వాహనాలకు వేలం నిర్వహిస్తే ప్రభుత్వానికి ఆదాయం సమ కూరుతుందని పలువురు కోరుతున్నారు.

విజయసాయి పాఠశాలలో పుష్పాలంకరణ కార్యక్రమం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ప్రకృతిని పరిరక్షించుకునే భాధ్యత అందరికి వుందని శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ మోహన్ తెలిపారు. బుధవారం బోధన్ పట్టణంలోని విజయసాయి పాఠశాలలో పుష్పాలంకరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినులు అందంగా అలంకరించిన పూల బొకేలు, చేతితో తయారుచేసి చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డా.ఎస్. కృష్ణమోహన్ మాట్లాడారు. ప్రకృతి ప్రసాదించిన అందమైన వనరులలో పుష్పాలు ఒకటని, ఈ ప్రకృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని విద్యార్థులకు తెలియజేశారు. ఆకృతులను తయారు చేసిన విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా మండల పూజ...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణం రాకాసి పేట్ లో గలా అయ్యప్ప ఆలయంలో బుధవారం అయ్యప్ప స్వామి మండల పూజ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ శర్మ ,శివాలయం అర్చకులు గణేష్ శర్మ వేద మంత్రోచ్ఛారణల మధ్య గురు స్వాముల పర్యవేక్షణలో అత్యంత వైభవంగా పూజ కార్యక్రమం నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో ప్రారంభించి స్వామివారికి అభిషేకము, సహస్రనామాలు ,హారతి, గణపతి పూజ, పుణ్యావచనము తదితర విశేష పూజలను నిర్వహించి తీర్థప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు శబరిమల యాత్ర పూర్తి చేసుకున్న జగజీవన్ గురుస్వాములు పల్లెపాటి శివన్నారాయణ, సత్యనారాయణ, సాయ గౌడ్ ,నరేష్ ,మనోహర్, నరసింహారావు ,రామారావు, సాయిలు ,దత్తు లకు రుషి తుల్య పూజ అవభూత స్నానము దండ ప్రధానోత్సవం చేశారు.బోధన్ ఆర్డీవో రాజా గౌడ్ పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయకమిటి ఆధ్వర్యంలో పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్వాములు,భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చక్రవర్తి, రంగారావు, బ్రహ్మయ్య, పావులూరు వెంకటేశ్వరరావు, నాగభూషణం ,మధు తదితరులు పాల్గొన్నారు

ఎంపీపీ అవిశ్వాసనికి తీర్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల పరిషత్ అధ్యక్షులు మాస్త ప్రభాకర్ పై అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అడిషనల్ కలెక్టర్ చిత్ర మిశ్రా కు ఎంపీటీ లు అంద జేశారు.మాక్లూర్ మండల ములో 9 మంది ఎంపీటీసీ లు తమ సంతకాలు చేసిన పత్రాన్ని జె సి కి అందజేశారు.మాక్లూర్ ఎంపీ టీసీలు 14 గురు యుండగా అందులో 9 మంది కాంగ్రెస్ పార్టీ తరపున, అలాగే ఎంపీపీ (బి ఆర్ ఎస్) మాస్త ప్రభాకర్ తరపున 6 గురు ఎంపీటీసీలు యున్నారు. దీనితో అవిశ్వాసంలో కాంగ్రెస్ పార్టీ నెగ్గేదిగా కనిపిస్తున్నది.జేసీ కి అవిశ్వాస తీర్మాణం పత్రాన్ని ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి తో కలిసి ఎంపీటీసీ గోవురు ఒడ్డెన్న, వెంకటేశ్వర్ రావు, పురుషోత్తం రావు, లక్మి,సత్యనారాయణ, సత్తెమ్మ,గంగామణి, లలిత, పెద్దులు, వీరితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవిప్రకాస్, నాయకులు గంగాధర్ గౌడ్, దయాకర్ రావు,లచ్చరెడ్డి,ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామినీ దర్శించుకున్న సిద్దిపేట ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్

మెదక్ పట్టణ కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో నిర్వహించిన పడి పూజలో సిద్ధిపేట ఎమ్మెల్యే హరిశ్ రావు బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అయ్యప్ప స్వామీ వారికి ప్రత్యేక పూజలూ చేశారు. పూజ అనంతరం అర్చకులు హరీష్ రావుకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి దంపతులు, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి మహా మండల పూజ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో మహా మండల పూజ బుధవారం ఘనంగా జరిగింది. జూనియర్ కళాశాల మైదానంలో వేలాది మంది సమక్షంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం తెల్లవారుజామున గణపతి హెూమం, ఆలయంలో అభిషేకాలు పడిపూజ, కళాశాల మైదానంలో వందలాది మందికి అన్న ప్రసాద వితరణ జరిగింది. రాత్రి జూనియర్ కళాశాల మైదానంలో అందంగా అలంకరించిన మండపాల మీద అభిషేకాలు పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంబాద్ ఆర్కెస్ట్రా బృందం ఆలపించిన భక్తి పాటలు పలువురిని అలరించాయి. అంతకుముందు పెద్ద హనుమాన్ మందిర్ నుంచి ఆభరణాల ఊరేగింపు శోభాయమానంగా జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గురు స్వాములకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ పూజలలో శంకర్ గురుస్వామి, ఆలయ కమిటీ అధ్యక్షులు ముదిరెడ్డి విట్టల్ రెడ్డి, గురు స్వాములు మల్లికార్జున్, ర్యాల విట్టల్ రెడ్డి, వీరప్ప, ఆలయ ఉపాధ్యక్షులు నాగరాజ్ ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్ కోశాధికారి కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు. 18వ సారి దీక్ష తీసుకున్న పాండు పంతులు, సాయి రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డికి అయ్యప్ప ఆలయ కమిటీ నుంచి ఘనంగా సత్కరించారు. అలాగే ఈసారి 36 సంవత్సరం దీక్ష తీసుకున్న శంకర్ గురు స్వామికి గండే పెండారం తొడిగారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల ధరించిన గురు స్వాములు, స్వాములు, అయ్యప్ప సేవా సమితి ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, మాతాస్వాములు, భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను పక్కదోవ పట్టించిండ్రు

అసంపూర్తిగానే రైల్వేబిడ్జ్ పనులు.ఎంపీ అరవింద్.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల మామిడిపల్లి రైల్వేబిడ్జిపనులకు కేంద్రప్రభుత్వం పూర్తిగా 22 కోట్లు చెల్లించిందని, ఐన పనులు మాత్రం నత్తనడకన సాగుచున్నాయని, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు.ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మేల్లె పైడి రాకేష్ రెడ్డి తోకలిసి రైల్వేబ్రిడ్జి పనులను బుధవారం పరిశీలించారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, గతంలోనే సంబంధిత పనులకు పూర్తిగా కేంద్రప్రభువం 22 కోట్ల రూపాయల బడ్జెట్ అందించిందని, దీనిని గతరాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి 15 కోట్ల రూపాయాలు పక్కదోవపట్టించి, ఎన్నికల సమయంలో ఓటుకు రెండు వేల నుండి 5000 రూ పంచారని, దీనితో పనులు జరుగకుండా చేశారని అన్నారు.దీనివల్లచుట్టుప్రక్కనగల జనాలకు దుమ్ము, దూలి వలన అనారోగ్యసమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు.మంత్రి కేటీఆర్ అసెంబ్లీలో మా ప్రభుత్వపాలనలో ఎలాంటి అక్రమాలకు తవులేకుండాఅభివృద్ధిపనులు చేశామని తప్పుడు లెక్కలు చూపిస్తూ ప్రజల సొమ్ము కాజేశారని అన్నారు.కార్యక్రమములో వీరితోపాటు పల్లె గంగారెడ్డి, మనోహర్ రెడ్డి, జిల్లానాయకులు గంగోని సంతోష్, ఆర్మూర్ నియోజగవర్గం కన్వీనర్ పల్లెపు రాజు,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నేటి నుండి డిసెంబర్ 6 వరకు ప్రజా పాలనలో వారం రోజులపాటు దరఖాస్తుల స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త ౨ బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా ప్రవేశ పెట్టిన "ప్రజా పాలన" కార్యక్రమము ప్రతి వార్డులో తేదీ 28.12.2023 నుండి 06.01.2024 (ప్రభుత్వ సెలవులు మినహాయించి) 8 రోజుల పాటు ఉదయం 08.00 గంఎఎ ల నుండి మద్యాహ్నం 12.00 గంఎఎ ల వరకు మరియు మద్యాహ్నం 02.00 గంఎఎ ల నుండి సాయంత్రం 06.00 గంఎఎ ల వరకు ప్రభుత్వము యొక్క 5 గ్యారంటీలు అయినటువంటి 1. మహా లక్ష్మి, 2. రైతు భరోసా, 3. గృహ జ్యోతి, 4. ఇందిరమ్మ ఇండ్లు మరియు 5. చేయూత పథకముల లబ్ది పొందుటకు ఈ దిగువ తెలిపిన కేంద్రములలో "ప్రజా పాలన" కార్యక్రమము నిర్వహించటం, ధరఖాస్తు ఫారములు స్వీకరించటం జరుగును. ఇందులో భాగముగా ఇంటింటికి ఒక ధరఖాస్తు ఫారము ఈ కార్యాలయ సిబ్బందిచే ముందస్తుగా పంపిణీ చేయటం జరుగును. ఎవరికైనను ధరఖాస్తు ఫారము అందని పక్షమున సంబందిత వార్డు సెంటర్లో మీకు ధరఖాస్తు ఫారము ఇచ్చుటకు కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఈ సదవకాశాన్ని బాన్సువాడ పుర పాలక సంఘం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, కమిషనర్ రమేష్ కుమార్లు బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 28-12-2023

కార్యకర్తలే పార్టీకి వెన్నెముక

నా గెలుపునకు కారణం ప్రతి బూత్ కార్యకర్తలే

కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటా

వచ్చే జీతాన్ని పేదల విద్య కోసం కేటాయిస్తా

కార్యకర్తల కష్టనష్టాల్లో భాగస్వామ్యం అవుతా

ఇందూరు గడ్డ బిజెపి అండగా మారుస్తా

ఆవాస్ యోజన కింద ఇల్లు లేని ప్రతి పేదలకు ఇండ్లు అందజేస్తా

దారుణ పరిస్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరిస్తా

అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారతీయ జనతా పార్టీకి కార్యకర్తలే వెన్నెముక లాంటి వారిని వాటి బలోపేతానికి ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయిలో పనిచేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. నిజామాబాదు నగరంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘంలో భారతీయ జనతా పార్టీ అర్బన్ నియోజకవర్గ కార్యకర్తల కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండల లక్ష్మి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మి నరసయ్య హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ బీజేపీకి కార్యకర్తలే పునాదులు అని పేర్కొన్నారు. కమలం జెండా కోసం అహర్నిశలు పని చేసి నాకోసం పని చేసిన ప్రతి ఒక్కరికి నా వందనాలు, నా గెలుపులో హిందూ బందువులు పెద్ద సంఖ్యలో పని చేశారని, నా గెలుపునకు ముఖ్య కారణం ప్రతి బూత్ కార్యకర్త అని అన్నారు. మనమంతా ఒక కుటుంబ సభ్యులమని, మీ కష్టాల్లో నష్టాల్లో భాగస్వామి అవుతానని, గెలుపులో ఎంతో మంది కార్యకర్తలు స్వచ్ఛందగా పని చేశారన్నారు. ఇందూరు అంటే బీజేపీ మాత్రమే అని ప్రజలకు గుర్తిందెలా పని చేస్తానని, నేను స్థానికంగా అందరికి అందుబాటులో ఉంటూ మీకు చిన్న సమస్య వచ్చినా అండగా నిలబడుతా అన్నారు. పార్టీ కార్యకర్తలను, నాయకులను నా గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానని తెలిపారు. నగర అభివృధి విషయంలో గత ప్రభుత్వలు పట్టించుకోలేదనీ, గత ప్రభుత్వాలు

మన కార్యకర్తలను ఎంతో ఇబ్బంది పెట్టినారు కానీ ఇప్పుడు ఆ పరిస్థితి ఉండదన్నారు. అదేవిధంగా ఎన్నికలలో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండ డబుల్ బెడ్ రూమ్ లు అవాస్ యోజన ద్వారా నగరం లోని ఇండ్లు లేని పేదలకు అందచేస్తానన్నారు. నగరంలో ప్రభుత్వ పాఠశాలల దుస్థితి దారుణం అన్నారు. త్వరలోనే వాటి సమస్యను పరిష్కరిస్తానని, అదే విదంగా ఈ ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత వచ్చే జీతాన్ని పేద విద్యార్థుల చదువుకు ఉపోయోగిస్తానని స్పష్టం చేశారు. అదే విదంగా ఈ జీతాన్ని పేద విద్యార్థుల ఉన్నత చదువుకు ఉపోయోగిస్తానన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు ఒక వారధిగా ఉంటూ మీ సమస్యలు పరిష్కరిస్తానని, కేంద్రంలో మోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ఎంతో మంది పేదలకు అండగా నిలబడటం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మీలో ఒకడిగా ఉంటూ పార్టీనీ బలోపేతం చేసి నగరంలో రాబోయే రోజుల్లో మున్సిపల్, పార్లమెంట్ ఎన్నికలలో కాషాయపు జెండా ఎగురేసి ఇందూరు గడ్డ బీజేపీ అడ్డాగా మారుస్తామని అన్నారు. మనమందరం కలసి కట్టుగా పార్టీకి పనిచేయాలని కోరారు. నగర అభివృద్ధికి కేంద్రం సహాయ%శీ% కోరుతాను అన్నారు. 5 సంవత్సరాలలో అర్బన్ నియోజకవర్గాన్ని ఉన్నత స్థానంలో మంచి పేరు తీసుకొస్తా అన్నారు. నేను కాదు.. మనం అని పనిచేస్తూ ముందుకు సాగుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతన్కర్ లక్ష్మి నారాయణ, న్యాలం రాజు, ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, వెంకటేష్, స్వామి యాదవ్, బంటు రాము, బుస్సు పూర్ శంకర్, కైసర్, రాజశేఖర్ రెడ్డి, సుక్క మధు, గడ్డం రాజు, రోషన్ లాల్ బోర, పుట్ట వీరేందర్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కాలేజీగా అప్ గ్రేడ్ చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీని ఇంజనీరింగ్ కాలేజీగా ఈ విద్యా సంవత్సరమే అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యు కళాశాల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు కళాశాల ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్ మాట్లాడుతూ... నిజామాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇంజనీరింగ్ కాలేజీగా అప్ గ్రేడ్ కావడానికి అన్ని అర్హతలు, సదుపాయాలు ఉన్నాయన్నారు. నిజామాబాద్ జిల్లాకు ఇంజనీరింగ్ కాలేజీని కేటాయించాలని ఎన్నో ఏళ్లుగా జిల్లా విద్యార్థులు ఆకాంక్షిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ విద్య ప్రైవేట్ కాలేజీల కబంధహస్తాల్లో చిక్కుకున్నదన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ లేకపోవడంతో ఎంతోమంది ప్రతిభ కలిగిన నిరుపేద, పేద, మధ్య తరగతి విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే జిల్లాకు ఒక ఇంజనీరింగ్ కాలేజీని మంజూరు చేయడం ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. ఈ విషయమై జిల్లాలోని ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు.కళాశాల నాయకులు రోహన్, మహేష్, తిలక్ లు పాల్గొన్నారు.

అంక్షితల శోభాయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

అయోధ్య తీర్థ ట్రస్ట్ వారు బాల రామా అంక్షితలను స్థానిక బ్రాహ్మణ బజారు , డీఈవో ఆఫీసు రోడ్డు , జీవి మాల్ రోడ్ , కమాన్ బజార్ , కస్పా బజార్ అక్షతలు శోభాయాత్ర నిర్వహించడం జరిగినది. మారుతి వీరభద్ర ప్రసాద్ , శేషు పని శర్మ , ఓలేటి శ్రీనివాసాఆచార్యులు , రామకృష్ణమాచార్యులు, కుమ్మరి కుంట్ల హనుమంతరావు , నాగ ఆకుల మురళి , గుర్రం నాగేంద్ర , రామకృష్ణ , సుధారాణి , పట్రా వరలక్ష్మి , విజయ , చౌడపు సరోజిని , గుగ్గిళ్ళ రామన్న , లక్ష్మీ మంజుల , స్వాతి , అకిమాముల శ్రీనివాస్ , రాధా మరియు అరుణ , చోడవరపు కిషోర్ , స్థానికులందరితో పెద్ద ఎత్తున శోభాయాత్ర నిర్వహించడం జరిగినది. మరి కొంతమంది బ్రాహ్మలు స్థానికులు మహిళా మణులు వికాస తరంగణి వారు అక్షితల శోభాయాత్ర నిర్వహించడం జరిగింది. స్థానిక లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం దగ్గర నుంచి దేవస్థానం వరకు . జనవరి ఒకటో తారీకు నుంచి 15వ తారీకు లోగా ఈ అంక్షితలను అందరికీ పంపిణీ చేస్తామని ట్రస్టు వారు తెలిపారు.

నారికేల గురు స్వాములకు ఆశీర్వాదములు అందించిన మహా పాదయాత్ర

గురుస్వామిగురు వినయ్ కుమార్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి సామూహిక మహా మండల పూజలో నరికేల గురు స్వాములుగా సన్మానం పొందుతున్న జపాల పాండు రంగ శర్మ, ధన గారి కృష్ణారెడ్డి, అర్పపల్లి సాయి రెడ్డి, మాసాని లక్ష్మీకాంత్ రెడ్డి(బుర్రెడ్డి),నారికేల గురు స్వాములకు అఖి లాండ కోటి బ్రహ్మాండ నాయ కుడు, శ్రీ అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారి కుటుంబ సభ్యులు ఆయు రారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యా లు కలగాలని, సదా అయ్యప్ప స్వామి సేవలో ఉండాలని, మన స్ఫూర్తిగా కోరుకుంటూ.శబరిమలై ఆరోగ్య మహా పాదయాత్ర గురు స్వామి గురు వినయ్ కుమార్ ఆశీర్వాదములు అందిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

అఖాళీ సేవ జాత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

వీర్ బాల్ దివస్ సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని గురుద్వారా సాహెబ్ ఆధ్వర్యంలో గాజులపేట్ లో నిర్వహించారు. అఖాలి సేవ జాత సెక్రెటరీ చరణ్ జీత్ సింగ్,దర్శన్ సింగ్ ఆధ్వ ర్యంలో అమరవీరుల త్యాగానికి గుర్తింపుగా రక్తదాన శిబిరాన్ని గురుద్వారా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా నిర్వహించారు.ఈ శిబిరంలో దాదాపు 40 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు.జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బుస్సా ఆంజనేయులు శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారోత్సవాల సందర్భంగా రక్తాన్ని చిందించకుండా రక్తాన్ని దానం చేయాలని పిలుపునిచ్చారు. అఖాలి సేవక్ జాత ఆర్గనైజర్స్ కు రెడ్ క్రాస్ తరపున కృత జ్ఞతలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో అఖాలీ సేవా జాత సెక్రటరీ చరణ్ జీత్ సింగ్, రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్,జిల్లా కోశాధికారి కరిపే రవీందర్,డాక్టర్ ఆశిష్, మెడికల్ ఆఫీసర్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

టైక్వాండో గోల్డ్ మెడలిస్ట్ శ్రీనిధిని సన్మానించిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి టైక్వాండో ఛాంపియన్షిప్లో గోల్డ్ మెడల్ సాధించిన అక్షర శ్రీనిధి ని నిజామా బాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా ఘనంగా సన్మానించారు. నిజా మాబాదు నగరం లోని ఎల్లమ్మ గుట్టకు చెందిన వైశాఖ అక్షర శ్రీనిధి ఇటీవల నిర్వ హించిన రాష్ట్ర స్థాయి తైక్వాండ పోటీల్లో ప్రతిభ కన బరిచారు. అనంతరం అయిన మాట్లాడుతూ జాతీయ,అంతర్జాతీయ క్రీడా కారిణిగా రాణించాలని ఆకాం క్షించారు. భవి ష్యత్తులో ఎటు వంటి సహాయ సహ కారం అవసరం ఉన్నా నా ద్రుష్టి తీసుకోని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోచ్ మనోజ్ పాల్గొన్నారు.

ముదాం శ్రీధర్ పటేల్ కీ జై మహారాణా రక్తదాన్ సమూహ్ పురస్కారం

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వహకులు కాచాపూర్ గ్రామానికి చెందిన ముదాం శ్రీధర్ పటేల్ కు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జైమహారాణా రక్త దాన్ సమూహ్ భారత్ సంస్థ అధ్యక్షులు రక్తమిత్ర శైలు మండోలి ఆపదలో ఉన్నవారికి సకా లంలో రక్తం అందించి కొన్ని వేల ప్రాణాలను కాపాడడం, కారోన సమయం లో ప్లాస్మా ఇవ్వడాన్ని గుర్తించి గత 15 సంవత్సరాల నుండి పగలనకా. రాత్రనకా అర్ధరాత్రిలో మేము న్నామంటూ. రక్త దానంలో చేస్తున్న సేవలను గుర్తించి ప్రశంసా పురస్కారాన్ని అందజేసారు.ఈ సంద ర్భంగా నిర్వహకుడు కాచాపూర్ గ్రామానికి చెందిన ముదాం శ్రీధర్ పటేల్ మాట్లా డుతూ రక్తదానానికి సహకరిస్తున్న రక్తదాతలకు,పత్రిక విలేకరులకు, మీడియా మిత్రు లకు,ప్రశంస పురస్కారం అందజేసిన శైలు మండోలికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా కూకట్పల్లి సూర్య ఉదయం పత్రిక ఎడిటర్ భాషా జన్మదిన వేడుకలు

పాత్రికేయుల బృందం భాష కు శుభాకాంక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం సూర్య ఉదయం పత్రిక ఎడిటర్ గా విధులు నిర్వ హిస్తున్న భాషా జన్మదిన వేడుకలను కూకట్ పల్లి సహచర పాత్రికేయుల ఆధ్వ ర్యంలో కూకట్ పల్లి నియోజక వర్గం కేపిహెచ్ బి కాలనీ ఏడ వ ఫేస్ పెద్దమ్మ తల్లి టెంపుల్ లొ బుధవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సంద ర్భంగా హాజరైన పాత్రికేయులు భాషా ను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి శుభా కాంక్షలు తెలియ జేశారు. తన కథనాలతో ప్రజలకి, ప్రభు త్వానికి వారధిగా ప్రజల గొంతుకై నిలవాలని ఆయురా రోగ్యాలతో,అష్ట ఐశ్వర్యలతో, ఇటు వంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు కోరుతున్నాము. ఈ సందర్భంగా భాషా మాట్లాడుతూ కూకట్ పల్లి విలేకరుల కు అండగా ఉంటానని చెప్పారు. కుల మతాలకు, ప్రాంతాలకు అతీతంగా ప్రజల శ్రేయస్సుకోసం విలేకరులు పాటు పడా లన్నారు. తన జన్మదిన సందర్భంగా ,ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, జర్నలిస్టులకు ఈ సంద ర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు, కూకట్ పల్లి పాత్రి కేయులు, శేరిలింగంపల్లి పాత్రికేయులు, కుత్బుల్లాపూర్ పాత్రికేయులు, పెద్ద ఎత్తున హాజరయ్యారు....

ప్రభుత్వం అందించే ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త బిబిపేట కామారెడ్డి

జిల్లాలోని బిబిపేట మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వం అందించే ఆరు పథకాల విషయంలో చర్చించారు. ఇట్టి కార్యక్రమానికి ఎంపీపీ బాలమణి ప్రత్యేక అతిథి జిల్లా వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్ హాజరయ్యారు. ఇట్టి కార్యాలయంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి లు, ఎంపీటీసీ 1 పల్లవి భూమేష్, ఎంపీటీసీ 2 కొరివి నీరజా నర్సింలు, కో ఆప్షన్ సభ్యుడు ఆసిఫ్, జనగామ సర్పంచ్ పాత రాజు పాల్గొన్నారు. అందులో మహాలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వరకు గురువారం నుండి బీబీపేట మండల కేంద్రంలో భారీ ఎత్తున రైతు వేదికలో ఉందన్నారు. జనగామ సర్పంచ్ పాత రాజు మాట్లాడుతూ ప్రభుత్వం మనకు 6 గ్యారంటీలపై సభ్యులు మాట్లాడాలని అన్నారు. ఈ కార్యక్రమం దేనిపై నిర్ణయించబడిందో దానిపై మాట్లాడాలని, కానీ అనవసర విషయాలు మాట్లాడవద్దని రాజు తెలిపారు. ప్రభుత్వం అందించే గ్యారెంటీ లపై మాత్రమే మాట్లాడి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సభ్యులు ఇతర విషయాలపై మాట్లాడి సభా కార్యక్రమాలకు భంగం కలిగించకుండా గ్రామాలలో ఈ యొక్క పథకాలు అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి బీబీపేట గ్రామ సర్పంచ్ లక్ష్మీ, ఏఈ కార్యక్రమానికి హాజరైన ఆమెను 200 యూనిట్లు ఉచితంగా ఎప్పుడు ఇస్తున్నారని ఎంపీటీసీ పల్లవి భూమేష్, కొరివి నర్సింలు నీరజ లేవనెత్తారు. ఈ ఆరు పథకాలు ఎలా అమలు చేస్తారని ఎంపీపీ కి మీకు ఆదేశాలు ఎప్పటి వరకు ఉన్నాయని నిలదీసి అడిగారు. మాకు ఇంకా పూర్తి వివరాలు తెలియలేదని ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీ పథకాలలో ప్రతి ఒక్కరికి సద్వినియోగం చేసుకునే విధంగా విధి విధానాలను బట్టి వివరిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నేటి నుండి ప్రజల చెంతకు ప్రజాపాలన

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల చెంతకు పాలన లక్ష్యంగా, 6 గ్యారంటీల అమలుకు ప్రజాపాలన గ్రామసభల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ నేడోక ప్రకటనలో తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకే వెళ్లి, ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 06 తేదీ వరకు ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించి, 6 గ్యారంటీలకు సంబంధించి దరఖాస్తు స్వీకరించనున్నట్లు ఆయన అన్నారు. దరఖాస్తులు 27 సాయంత్రానికే ప్రజలకు అందేలా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. 28వ తేదీన జిల్లాలోని 21 మండలాలు,నాలుగు మున్సిపాలిటీల పరిధిలో 115 ప్రదేశాలలో ప్రజాపాలన సభల నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు.పూరించిన దరఖాస్తులు ప్రజాపాలన సభలలో అధి కారులకు అందజేయాలని ఆయన తెలిపారు. ప్రజాపాలన సభలలో ప్రజలకు ఇబ్బంది కలగ కుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు,నీడకు షామియానా,త్రాగునీరు,మౌళిక సదు పాయా లతో పాటు ప్రతి కేంద్రం వద్ద హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ప్రజా పాలన సభలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలని కలెక్టర్ సూచించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 28-12-2023

తెలంగాణాలో అతి పెద్ద డేటా సెంటర్ ఏర్పాటు

ఆడానికాన్నెక్స్ డాటా సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు జె ఎన్ టి యూ యూనివర్సిటీ ను ఎంపిక చేయడం హర్షనీయం... వీసీ కట్టా నర్సింహా రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జె ఎన్ టి యూ యూనివర్సిటీ లో వీసీ కట్టా నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో రిజిస్టర్ డాక్టర్ మంజూరు హుసేన్, రెక్టర్ డాక్టర్ గోవర్ధన్ జె ఎన్ టి యూ మరియు రాజేష్ అసోసియేట్ జనరల్ మేనేజర్ డేటా సెంటర్ ఇట్టి సమావేశంలో పాలొగొన్నారు.సమావేశం లో పూర్వ విద్యార్థుల నూతనభవనం లో ఆడానికాన్నే ప్రవేట్ లిమిటెడ్ గ్రూప్ అఫ్ కంపెనీస్ సహాయము తో ఐదు కోట్ల ఖర్చు తో వారు యూనివర్సిటీ లో డేటా సెంటర్ ను ప్రారంభం చేయడానికి ముందు కు వచ్చారు.డేటా సెంటర్ వల్ల అనేక లాభాలు ఉన్నాయి అన్నారు తెలంగాణా రాష్ట్ర లో మొదటి అతి పెద్ద డేటా సెంటర్ ను యూనివర్సిటీ లో ఏర్పాటు కు అంగీకారం ఇచ్చారు వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి.డేటా సెంటర్ వల్ల విద్యార్థులు డేటాను భద్ర పర్చడం తో పాటు పెద్ద కంపెనీలకు కూడా

వారి వారి డేటాను భద్ర పరిచే అవకాశం ఉన్నది.రాష్ట్ర లో గల పలు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు వివరములు అలాగే పలు సంస్థ ల వివరాలు ఇక్కడ భద్రము చేయవచ్చు అన్నారు.స్టూడెంట్ ప్రాజెక్టు వర్క్ తో పాటు పరిశోధనలు అనేక ప్రయోజనాలు ఉన్నాయి అన్నారు. ఇట్టి డేటా కంపెనీ వారు ఐదు సంవత్సరాలు పూర్తి స్థాయిలో నిర్వహణ పూర్తి స్థాయిలో శిక్షణ అధ్యాపకులు కు ఇచ్చి, ఆ తరువాత ఈ విభాగాని జె ఎన్ టి యూ కి అప్పగింస్తారు.రిజిస్టార్ డాక్టర్ మంజూరు హుసేన్ పై వివరాలు అన్ని తెలియ చేశారు.జె ఎన్ టి యూ యూనివర్సిటీ ఇట్టి డేటా సెంటర్ ఏర్పాటు కు పూర్తి స్థాయి లో అనుకూలమైన దిగా ఉంటుంది అన్నారు వైస్ ఛాన్స్ లర్ కట్టా నర్సింహా రెడ్డి.యూనివర్సిటీ నుండి డేటా సెంటర్ ఏర్పాటు చేస్తే సంస్థ కు అందరూ కూడా పూర్తి స్థాయి లో సహాయ సహకారాలు అందిస్తాం అన్నారు.మొదట మద్రాస్ లోని ఐఐటీ లో ఇలాంటి డేటా సెంటర్ ఏర్పాటు చేశారు. ఆ తరువాతొలంగాణా లో జె ఎన్ టి యూ లో నే ఏర్పాటు చేస్తున్నారు అన్నారు.ఈ డేటా సెంటర్ వల్ల విద్యార్థులకు అనేక పెద్ద పెద్ద సంస్థ లుకు బహుళ ప్రయోజనం ఉన్నది అన్నారు వైస్ ఛాన్స్ లర్ కట్టా నర్సింహా రెడ్డి, ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా హుస్సేన్, రెక్టార్ డా గోవర్ధన్ పాల్గొన్నారు....

ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తులు ప్రభుత్వం ఇస్తుంది

- మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫియోద్దీన్

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

ప్రజా పాలన గ్రామ సభలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొనాలన్నారు.ప్రజలకు నమూనా పత్రాలు అంద చేయాలని మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫియోద్దీన్ అన్నారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నియోజక వర్గంలో అరు గ్యారంటీలకు ప్రజలు దర ఖాస్తు నమూ నాను చేసు కుకోవాలని అన్నారు. 100 మందికి ఒక కౌంటర్ చొప్పున పెట్టి దరఖాస్తులు ఇస్తారని అన్నారు.మీ సేవ కేంద్రాలకు క్యూ కట్టాల్సిన అవసరం లేదని అన్నారు.ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ లు ఉంటే చాలని అన్నారు. గృహ జ్యోతి, చేయూత, మహాలక్ష్మి, గ్యాస్ తదితర అంశాలు ఫారంలో ఉన్నాయి.ఈ పత్రాల్లో తప్పులు లేకుండా చూసు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవింద్, దశరత్, ఇర్ఫాన్, సాజిత్, సాదిక్, ఉన్నారు.

బోనగిరి శివకుమార్ కు జై మహారాణా రక్తదాన్ సమూహ్ పురస్కారాం

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వహకులు బోనగిరి శివకుమార్ కు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జై మహారాజా రక్తదాన్ సమూహ్ భారత్ సంస్థ అధ్యక్షులు రక్త మిత్ర శైలు మండోలి ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తమందించి కొన్ని వేల ప్రాణాలను కాపాడడం కారోన సమయంలో ప్లాస్మా ఇవ్వడాన్ని గుర్తించి, గత 15 సంవత్సరాల నుండి పగలనకా.. రాత్రనకా.. అర్ధరాత్రిలో సైతం మేమున్నామంటూ.. రక్తదానంలో చేస్తున్న సేవలను గుర్తించి ప్రశంసా పత్రాన్ని పురస్కారాన్ని అందజేసారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రక్తదానానికి సహకరిస్తున్న రక్తదాతలకు, పత్రిక విలేకరులకు, మీడియా మిత్రులకు, ప్రశంసా పత్రం అందజేసిన శైలు మండోలి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎడపల్లిలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీహయాంలో ఈ తొమ్మి దేళ్లలో భారత్ ఎంతో అభివృద్ధి చెందిందని పలువురు బీజేపీ నాయకులు అన్నారు.ఎడపల్లి మండల కేంద్రంలోని ఎమ్మెస్సీ ఫారం, జంలం, గ్రామలలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రోన్ ద్వారా ఎరువుల స్ప్రే పై ప్రత్యక్షంగా చూపించారు.తొమ్మిదేళ్లలో ప్రతిగ్రామంలో రోడ్లు, మరుగు దొడ్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించామన్నారు. కోవిడ్ సమయంలో దేశంలో 80 కోట్ల మందికి నెలకు ఐదుకిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.5లక్షల వరకు ఆరోగ్య సంరక్షణ పథకంఅమలు చేశామన్నారు.అర్హులై కేంద్ర పథకాలు అందని వారిని ఈయాత్ర ద్వారా గుర్తించి లబ్ధి చేకూర్చడం జరుగు తుందని అన్నారు.ఈమేరకు వికసిత్ భారత్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గోపాల కృష్ణ, ఎంపిఓ సుభాష్ చంద్రబోస్, సర్పంచ్లు విజయ్ కుమార్, రాజ్యలక్ష్మి హన్మంత్, సూపర్డెంట్ ఉపసర్పంచ్ సమీర్ ఖాన్, ఫ్యాక్ట్ కంపెనికి చెందిన నిర్మల, ఏపీఓ శ్రీవాణి, సెక్రటరీ స్వప్న ప్రియ, వైద్య, ఉపాధిహామీ సిబ్బంది, కారోబార్ కృష్ణ, వార్డు మెంబెర్స్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అసైన్మెంట్ భూములు గుట్టలను పరిశీలించిన

మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి....

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కల్కి చెరువు పరిసర ప్రాంతాలను టూరిజం అభివృద్ధి కోసం బుధవారం అసైన్ భూములు, గుట్టలను, మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఆయన వెంటకాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులుమాసాని శ్రీనివాస్ రెడ్డి, కొత్తకొండ భాస్కర్ గురు స్వామి, నార్ల సురేష్ గుప్తా, తదితరులు, ఉన్నారు.

ప్రజా పాలన ద్వారా ఆరు గ్యారెంటీలో అమలయ్యే విధంగా అధికారులు చూడాలి

ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు.

టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.

పదేళ్ల గడీల పాలనను గ్రామాలకు తీసుకువస్తున్నామని, ప్రభుత్వమే ప్రజల దగ్గరకు వస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబె ట్టుకుంటదని జుక్కల్ శాసనసభ్యులు తోటా లక్ష్మీకాంతరావు అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు సంబంధించి దరఖాస్తు పత్రాన్ని బుధవారం మద్నూర్ మండల కేంద్రంలో నియోజకవర్గ అధికారుల సమక్షంలో లోగో, పోస్టర్లను ఆవిష్క రించారు. అనతంరం మాట్లాడుతూ రేపటి నుంచి జనవరి 6 వరకు గ్రామసభలు నిర్వహిస్తు న్నామని, అర్హులైన ప్రతి లబ్ధిదారుకు సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. పనిదినాల్లో గ్రామసభల ద్వారా దరఖాస్తుల స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గంలోని అధికారులు పాల్గొన్నారు

సోమలింగేశ్వర ఆలయాన్ని సందర్శించిన మల్లారం పీఠాధిపతి పిట్ల కృష్ణా మహారాజ్

టైమ్స్ ఆఫ్ వార్త ౨ బాన్సువాడ:

బాన్సువాడ మండలానికి అతి సమీపంలో ఉన్న సోమలింగేశ్వర శివాలయంలో ఆరుద్ర నక్షత్ర యుక్త సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం రాత్రి మల్లారం లింగేశ్వర ఆశ్రమం పీఠాధి పతులు తపస్వి బాలయోగి శ్రీశ్రీశ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ ప్రత్యేకంగా సందర్శించి భక్తులతో కలిసి పూజలు చేశారు. శివుని జన్మ నక్షత్రం సందర్భంగా జలాభిషేకం, పంచామృతాభిషేకం తోపాటు ధూప, దీప, నైవేద్యాలు, సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుడు దుర్గం అనిత- సంజీవ్ ల దంపతులు ప్రత్యేక పూజలు చేసి, సోమలింగేశ్వర ఆలయంలో సత్య నారాయణ స్వామి పూజ నిర్వహించి, భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి బాన్సువాడ వారి ఆర్థిక సౌజన్యంతో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. పాదపూజ నిర్వహించి, పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. భక్తులకు బొట్టు పెట్టి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సంతోష్ పంతులు, దేశాయిపేట్ విట్టల్, పబ్బతి రాజు గురుస్వామి, బంగారు మైసయ్య, సంతోష్, శ్రవణ్, మొగులయ్య, లక్ష్మణ్, తదితర భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లో రైతుబంధు జమా చెయ్యాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికి 20రోజులు కావస్తున్న ఇప్పటికీ రైతుల ఖాతాల్లో రైతుబంధు వెయ్యలేదు అని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ అన్నారు. బుదవారం ఎడపల్లి మండలంలోని అంబం గ్రామంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ పాల్లొన్నారు.ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం రైతు రుణమాఫీ సరిగా చేయలేదని, రైతులకు చాలా అన్యాయం జరిగిందని,కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి రాగనే 6గ్యారంటీలు అమలు చేస్తామని ప్రకటించింది.అధికారం చేపట్టి 20 రోజులైతున్న ఇప్పటికీ రైతుల ఖాతాల్లో రైతుబంధు వెయ్యలేదు అన్నారు. యాసంగి పంటలు నాట్లు మొదలవుతున్న రైతుబంధు విడుదల చేయకపోవడంతో రైతులకు ఇబ్బంది కలుగుతున్నది తక్షణము రైతుబంధు రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించినట్టు,ఆంక్షలు లేకుండా తక్షణము రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని కోరారు.ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ స్థలం కేటాయించి ఇల్లు నిర్మాణం చేయించాలని,ఖాళీస్థలం ఉన్నవారికి 5లక్షలు కాకుండా 10లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని కోరారు.అర్హులైన వారందరికీ నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని నూతన రేషన్ కార్డులు ఇచ్చిన తరువాతనే 6గ్యారంటీలు అమలు చేయాలని,లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో హనుమాన్లు సుదర్శన్, కొండెంగల గంగాధర్, సాయిలు,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బేస్బాల్ టోర్నీలో బాలికల జట్టుకు ఛాంపియన్షిప్

బాలుర జట్టుకు రన్నరప్ ట్రోఫీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి బేస్ బాల్ టోర్నీలో నిజామాబాద్ జిల్లా బాలికలు ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈనెల 25 నుంచి 27 వరకు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో జరిగిన బేస్ బాల్ అండర్-19 జూనియర్ కళాశాల రాష్ట్ర టోర్నమెంట్ లో జిల్లా బాలికల జట్టు ఫైనల్ లో నల్గొండ జట్టుపై 10-01 పరుగుల తేడాతో గెలుపొంది టోర్నమెంట్ ఛాంపియన్ గా నిలిచారు. అదేవిధంగా బాలుర జట్టు ఫైనల్ మ్యాచ్ లో మెదక్ జట్టుతో తలపడి హోరాహోరీగా సాగిన పోరులో 1-2 పరుగుల స్వల్ప తేడాతో ఓటమి పొంది ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో మహబూబా జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి జ్యోతి చేతుల మీదుగా ట్రోఫీలను అందుకున్నారు. అయితే జిల్లా జూనియర్ కళాశాలల స్కూల్ గేమ్స్ కార్యదర్శి యం. గంగాధర్, డి ఐ ఈ ఓ రఘురాజ్ జట్టు సభ్యులను అభినందించారు. జిల్లా జట్టుకు కోచ్ మేనేజర్లుగా మర్కంటి గంగా మోహన్, నరేష్ జోష్ణ, సంతోష్ వ్యవహరించారు.

పేద యువతి పెళ్లికి పుస్తె మట్టెలు అందజేసిన

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఏఆర్పీక్యాంప్ గ్రామానికి చెందిన నిరుపేద యువతి పెళ్లికి బోధన్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి ఆర్థికంగా సాయం చేసి దాతృత్వం చాటుకున్నాడు. గ్రామానికి చెందిన టెంకటి ఆగమయ్య లక్ష్మీల కూతురు రత్నమల అనే యువతికి పెళ్లి నిశ్చయమైంది.వారు నిరుపేద కావడంతో విషయం తెలుసుకున్న బోధన్ పట్టణానికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి సహాయం చేసేందుకు ముందుకొచ్చాడు.పెళ్లికి ఒక్కరోజు ముందు పెళ్లి కుమార్తె రత్నమల తల్లికి పుస్తే,మట్టెలు అందజేశారు.నిరుపేద కుటుంబానికి సహాయం చేసిన మేడపాటి ప్రకాష్ రెడ్డికి పెళ్లి కుమార్తె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామబీజేపీ నాయకులు, బండారి నర్సింలు,తోట వెంకటేష్,రంజిత్, పవన్,నరేందర్,అశోక్, గ్రామకార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ చలాన్ల తగ్గింపు కౌంటర్ ను ప్రారంభించిన జిల్లా జడ్జి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వాహనదారుల పై విధించిన చలాన్లకు సంబంధించి ప్రవేశపెట్టిన డిస్కౌంట్ ఆఫర్ కౌంటర్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్, జిల్లా జడ్జ్ సునీత కుంచాల ప్రారంభించారు. ఈనెల 27 నుంచి 30 వరకు అవకాశం కల్పిస్తూ ఏర్పాటు చేసిన ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనికి సంబంధించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో ఈ కౌంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ మంథని రాజేందర్ రెడ్డి, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవదాస్ చండక్, ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (29-12-23)ff_times of varha main (13-2).qxd 12/28/2023 6:29 AM Page 5

ప్రజా పాలనలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

ప్రతి ఒక్కరితో ప్రేమపూర్వకంగా వ్యవహరించాలి

ఆరు గ్యారెంటీలపై అవగాహన కల్పించి సమస్య పరిష్కరించాలి

ఇతర సమస్యల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి

నగర అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు తెలియజేయాలి

ప్రజా పాలన అధికారుల సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు నగరం లోని మున్సిపల్ కార్యాలయంలో రేపటి నుంచి ప్రారంభం అయ్యే ప్రజా పాలన పై ప్రజల్లో ఎలా ముందుకు వెళ్లాలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ తోపాటు ఉన్నత అధికారులు సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ నిజామాబాదు అర్బన్ లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందుకు తీసికెళ్లాలని కోరారు. ముఖ్యంగా ప్రజలకు అధికారులు 6 గ్యారెంటీల మీద అవగాహనా కల్పించి వారి సమస్యలను పరిష్కరించాలను కోరారు. నగరంలో అన్ని డివిజన్ లలో ఏ విదంగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయో ఎప్పటికప్పావుడు అధికారులు వివరించాలని కోరారు. 6 గ్యారెంటీలవి కాకుండా మిగితా ఏవైనా సమస్యల కోసం ప్రజలు వస్తే జనరల్ కౌంటర్ లో పిర్యాదు చేయాలనీ కోరారు. ప్రతి ఒక్కరితో ప్రేమతో వారిని అక్కున చేరుచుకొని వాళ్ళ సమస్యలు తీర్చాలని అన్నారు. అదే విదంగా పోలీస్ ఉన్నత అధికారులు కూడా జనాలు ఏక్కడైతే ఎక్కువగా ఉంటారో అక్కడ బందోబస్త్ ఉంచాలని వారికి సూచించారు. కోవిడ్ బారిన పడకుండా ప్రతి ఒక్కరు మాస్క్ లు ధరించి రావాలని ప్రజలకు సూచించారు. ప్రజా పాలనా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కిరణ్ కుమార్, మున్సిపల్ అధికారులు, సిఐలు, ఎస్సైలు ఉన్నారు.

200 యూనిట్లలోపు కరెంటుకు బిల్లు కట్టకండి

బిల్లు కట్టనవసరం లేదని కాంగ్రెస్ నాయకులే చెబుతున్నారు

పెన్షన్లు అందుతున్న వారి నుంచీ దరఖాస్తులు స్వీకరించడం ఎందుకు ?

పెన్షన్లు తీసుకుంటున్న 44 లక్షల మందికి జనవరి 1 నుంచి రూ. 4 వేలకు పెంచి ఇవ్వాలి

ఉన్న రేషన్ కార్డులకే పథకాలని సీఎం ప్రకటించడం విడ్డూరం

కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలి... తద్వారా ఎక్కువ మందికి పథకాల్లో లాభాలు

రైతు బంధు డబ్బు ఇంకా ఎందుకు జమా చేయలేదని రైతుల్లో చర్చ జరుగుతోంది

నిరుద్యోగ భృతికి దరఖాస్తులు ఎందుకు స్వీకరించడం లేదన్న చర్చ సైతం సాగుతోంది

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు కరెంటు వినియోగానికి బిల్లు కట్టాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించిందని, కాబట్టి 200 యూనిట్ల లోపు వినియోగించుకున్న విద్యుత్తుకు గానూ బిల్లులు వచ్చిన వారు బిల్లు కట్టవద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కరెంటు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదని ప్రభుత్వం తరఫున కాంగ్రెస్ నాయకులే చెబుతున్నారని ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన ప్రకటనే కాబట్టి ప్రజలు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిజామాబాద్ రూరల్ మండలం నర్సింగ్ పల్లి గ్రామానికి చెందిన పీఏసీఎస్ మాజీ చైర్మన్, మాజీ జడ్పీటీసీ అయిత ఫిలిప్ - సుజ దంపతుల ఆహ్వానం మేరకు బుధవారం వారి నివాసంలో కవిత క్రిస్మస్ విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు అందాలంటే దరఖాస్తు చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని, ఈ క్రమంలో రెండు మూడు అంశాలపై ప్రజలకు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 44 లక్షల మందికి పెన్షన్లు అందుతున్నాయని, వారికి ఎటువంటి దరఖాస్తు అవసరం లేకుండా రూ. 2 వేల పెన్షన్ ను రూ. 4 వేలకు పెంచే అవకాశం ఉన్నప్పటికీ పెంచకుండా మళ్లీ దరఖాస్తులు ఎందుకు కోరుతున్నారని ప్రశ్నించారు. తెలంగాణ గ్రామాల్లో ప్రజలు లైన్లు కట్టే పరిస్థితి ఎందుకు తీసుకోస్తున్నారని అడిగారు. మళ్లీ దరఖాస్తులు కోరడం వల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. పెన్షన్ అందుకుంటున్న 44 లక్షల మందికి జనవరి 1 నుంచి రూ. 4 వేలకు పెంచి పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే ఉన్న రేషన్ కార్డులకే పథకాలు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కొత్త కార్డులు జారీ చేసిన తర్వాత పథకాలను వర్తింపజేస్తే అందరికి పెద్ద ఎత్తున లాభం జరుగుతుందని అన్నారు. కాబట్టి రేషన్ కార్డులకు దరఖాస్తులను త్వరగా స్వీకరించి కార్డులు జారీ చేసి పథకాలు ఇస్తే బాగుంటుందని చెప్పారు. రేషన్ కార్డులు తక్షణమే ఎందుకు జారీ చేయడం లేదన్న ప్రశ్న ప్రజల నుంచి ప్రస్తోందని అన్నారు. రైతు బంధు డబ్బులను రైతుల ఖాతాల్లో ఇంకా ఎందుకు జమా చేయలేదన్న చర్చ గ్రామాల్లో జరుగుతోందని, దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. రూ. 4 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, దానికి ఎందుకు దరఖాస్తులు స్వీకరించడం లేదన్న చర్చ కూడా జరుగుతోందన్నారు. కాగా, ఓట్ల శాతంలో బీఆర్ఎస్ పార్టీకి, కాంగ్రెస్ పార్టీకి పెద్ద తేడా లేదని, కేవలం 2 శాతం ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దొంతికి అభినందనలు తెలిపిన అశోక్ నగర్ యువకులు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా రెండవసారి గెలుపొందిన దొంతి మాధవరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. అశోక్ నగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కూస మునేందర్, మిత్రులు యాట రవికుమార్, దొడ్డ కిరణ్, సింగరబోయిన మురలి, వజ్జ శ్రావన్, దుర్గం సతీష్, చెర్ప శ్రీకాంత్, చెర్ప మునేందర్, దుంపోజు హరీశ్. ఈ యొక్క కార్యక్రమములో నర్సంపేట నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్ రావు, ఖానాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

మొగిలిచర్ల గ్రామ ముద్దుబిడ్డ, పోలీస్ శాఖలో చిరు ఉద్యోగిగా హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ ఆర్థిక పరిస్థితుల కారణంగా స్వర్గస్తులైన కీర్తిశేషులు వడ్డేబోయిన రాజ్ కుమార్ కి మొగిలిచర్ల గ్రామ పోలీసు వెల్ఫేర్ సొసైటీ తరఫునుండి వారి కుటుంబానికి అండగా రూ.20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిచారు. ఈ కార్యక్రమంలో మండ ఈశ్వరయ్య, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చింతం ఈశ్వరయ్య, హెడ్ కానిస్టేబుల్ కెత్తే వీరేందర్, దిడ్డి భాస్కర్, సముద్రాల శ్రావణ్ తదితరులు ఆకులుల్.

ఘనంగా టిపిసిసి అధికార ప్రతినిధి హరివర్ధన్ రెడ్డిని సన్మానించిన శేరి సతీష్ రెడ్డి

సంక్షేమ పథకాల విధివిధానాలపై చర్చ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్చలతో ఘనంగా సన్మానించారు. అనంతరం శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని బూతు స్థాయి నుండి బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను నియోజకవర్గంలో అమలు చేసే విధానంపై, సంక్షేమ పథకాల విధివిధానాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఆరు గ్యారెంటీ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని ఆయన స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఆరు పథకాలకు లబ్ధిదారులు ఓకే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులు కూడా త్వరలో అందరికీ అందుబాటులోకి రాబోతున్నాయన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే న్యాయం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి వెంకటరమణ, కెపిహెచ్ బి కాలనీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ యువజన నాయకులు అరవింద్ కిషోర్ నాయుడు, కిరణ్ గౌడ్, లడ్డు, శేఖర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు....

దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ఫేస్ త్రి కార్మికుల తొలగింపు అక్రమం

ఐఎఫ్ టియూ రాష్ట్ర నాయకులు కొత్తపెల్లి రవి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో ఫేస్ త్రి ప్యాకేజీ కింద పనిచేస్తున్న ధర్మసాగర్ పంప్ హౌస్ కార్మికులను విధుల నుండి తొలగించడం అక్రమమని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు కొత్తపల్లి రవి ఆరోపించారు. ధర్మసాగర్ పంప్ హౌస్ లో పనిచేస్తున్న 14మంది కార్మికులను రకరకాల పేర్లతో గత కొంతకాలంగా తొలగించారని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోమని జాయింట్ లేబర్ కమిషనర్(జెసిఎల్) సూచన చేసిన కూడా మెగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకోవడం, 8గంటల పనిని అమలు చేయాలని కోరటం, పని భారాన్ని తగ్గించటానికి నిబంధనల మేరకు కార్మికులను నియమించాలని కోరటం, ఇతర పంప్ హౌస్ లకు ఇష్టానుసారంగా పంపడం లాంటి చర్యలు వద్దని కోరిన కార్మికులను గత 6నెలల నుండి విధుల నుంచి తొలగించడం సరికాదని రవి అన్నారు. జాయింట్ మీటింగ్ కోసం కార్మికులు లేబర్ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన కంపెనీ యజమానులు అస్సలు పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రజల డబ్బుతో జీతాలు తీసుకుంటున్న ఇరిగేషన్ అధికారులు మేఘ కంపెనీ ఆదేశాలు తప్ప కార్మికుల బాధలను పట్టించుకోవడంలేదని రవి ఆరోపించారు. కార్మికులు తమ సమస్యలను పరిష్కరించమని సిఇ,ఎస్ఈ, ఈఈ స్థాయి అధికారులకు వినతిపత్రం ఇవ్వబోతే అది తీసుకోవటానికి జంకుతున్నారని రవి ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ మెగా కంపెనీ అధికారుల చేతులు కట్టేశారని, ఇప్పటికైనా కార్మికులకు తగు న్యాయం చేసే విధంగా కార్మిక చట్టాల వెలుగులో పరిష్కారం చూపాలని రవి కోరారు. లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నేడు హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ మీటింగ్ కోసమని నీటిపారుదల శాఖ అధికారులు, మెగా కంపెనీ ప్రతినిధులు రాకపోయేసరికి వచ్చిన కార్మికులకు మరోసారి తీవ్ర నిరాశ ఎదురైందని, తెలంగాణ ప్రగతిశీల దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గంటే శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లిపాక శ్రీను, గోనెల చంటి, కన్నబోయిన రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి.

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని కలిగిస్తాయని కట్ట దయాకర్, మేడే విజయ్ కుమార్ లు అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడోత్సవాల్లో పాల్గొనీ ఆటల్లో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన వారికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో క్రీడలను ప్రోత్సహించి యువకుల్లో ప్రతిభను వెలికి తీయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గుండగాని ఎల్లయ్య గౌడ్, మేడే జాన్, వీరస్వామి, కిషోర్, ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు తదితరులున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 28-12-2023

మానవ బాలల అక్రమ నిర్మాణాలపై అవగాహన

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

నెక్కొండ మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎఫ్.ఎం.ఎం. సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సొంటి రెడ్డి యమునా రెడ్డిచే మానవ, బాలల అక్రమ రవాణా నిర్మూలనకు సంబంధించిన వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సొంటి రెడ్డి యమునా రెడ్డి మాట్లాడుచు మహిళలు, ఆడపిల్లల పైన జరిగే వ్యాపార లైంగిక దోపిడీలను సమాజంలోని ప్రతీ ఒక్కరు వ్యతిరేకించి బాధిత మహిళలు, ఆడపిల్లలను ఆదరించండి అని పిలుపు నిచ్చారు.మన గ్రామం నుండి ఏ మహిళా, బాలికా అక్రమ రవాణాకు గురి కాకుండా కాపాడతామని మనమంతా ప్రతిజ్ఞ చేపడదాం అని అన్నారు. అక్రమ రవాణా అనేది ఘోరమైన నేరం అని అక్రమ రవాణాలో మనుషులే వస్తువు లు గా అమ్మకం చెంది మోసపోవడం చాలా హేయమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. మానవ, బాలల అక్రమ రవాణా జరుగకుండా ప్రజలందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఎఫ్.ఎం.ఎం. సంస్థ మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుచు అపరిచిత వ్యక్తుల ప్రవర్తన పట్ల ఏ మాత్రం అనుమానం కలిగినా ముఖ్యంగా మహిళలు, ఆడపిల్లలు వెంటనే పోలీస్ -100, చైల్డ్ హెల్ప్ లైన్ -1098 టోల్ ఫ్రీ నంబర్స్ కి కాల్ చేసి సమాచారం అందించి సహాయం తీసుకొని రక్షణ పొంద వచ్చునని తెలిపారు. అనంతరం అక్రమ రవాణా నిర్మూలన, జాగ్రత్తలకు సంబంధించిన కరపత్రాలు. గ్రామ పంచాయతీ సిబ్బందికి మహిళలకు అందజేశారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం ద్వారా ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని యాదాద్రి జిల్లాలో పకడ్బందీగా నిర్వ హించాలని, ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులను స్వీకరించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో మండల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమీషనర్లు, తహశీలుదార్లు, మండల అభివృద్ధి అధికారులతో 28 నుండి జనవరి 6 వ తేదీ వరకు (ప్రభుత్వ సెలవులు డిసెంబరు 31, జనవరి 1 వ తేదీ మినహా) ప్రజాపాలన కార్యక్రమం ద్వారా 6 గ్యారంటీ పథకాల కోసం ప్రజల నుండి తీసుకునే దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతుతూ మంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా సమావేశంలో మంత్రివర్యులు ప్రజాపాలన కార్యక్రమ అమలుపై దిశానిర్దేశం చేయడం జరిగిందని తెలిపింది. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి రద్దీ, హడావుడీ లేకుండా ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించాలని, అందుకోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు, రోజుకు రెండు గ్రామాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.గంటల నుండి సాయంత్రం 6. గంటల వరకు గ్రామ సభల ఏర్పాటుతో తగిన కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ఉదయం 8.గంటలకు కార్యక్రమం ప్రారంభించి ముఖ్యమంత్రి గారి సందేశాన్ని చదివి వినిపించాలని ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒక దరఖాస్తును మాత్రమే స్వీకరించాలని, దరఖాస్తులో ఉన్న 5 పథకాల పై కూడా ఒకే దరఖాస్తు ద్వారా స్వీకరించాలని తెలిపారు. ఐదు గ్యారెంటీ పథ కాలపైనే కాకుండా ఇతర అంశాలపై కూడా దరఖాస్తులు ఇస్తే స్వీకరించాలని, తప్పనిసరిగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి వ్రాయడం రాని వారికి దరఖాస్తులు వ్రాసే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, దరఖాస్తులు స్వీకరణలో వృద్ధులకు, దివ్యాంగులకు తగిన ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. దరఖాస్తు స్వీకరించిన తదుపరి వెంటనే రశీదు ఇవ్వాలని తెలిపారు. గ్రామ సభకు ఎవరైనా రాలేక పోతే జనవరి 6 వ తేదీ వరకు మున్సిపల్ కార్యాలయం, గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఒక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తులు స్వీకరిస్తారనే విషయాన్ని ప్రజలకు తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ సభలో తగిన ఏర్పాట్లు చేయాలని, మైక్ ఏర్పాట్లు, టెంట్, కుర్చీలు, టేబుల్స్, క్యూలైన్ బారి కేడింగ్స్, దరఖాస్తులు, మంచినీటి సౌకర్యం తదితర వసతులు కల్పించాలని తెలిపారు. జీరాక్సు సెంటర్ల యజమానులు దరఖాస్తుల జీరాక్సు కొరకు ఎక్కువ రుసుము వసూలు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏరోజు రిపోర్టు ఆ రోజు సాయంత్రం లోగా నిర్ణీత ప్రొఫార్మాలో నివేదికలు అధికారులకు సమర్పించాలని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం తిరిగి నాలుగు నెలలకోసారి నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ పథకాలను పొందేందు కు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మండల స్పెషల్ ఆఫీసర్లు రేపు జరుగబోయే గ్రామ సభలకు సంబంధించిన ఏర్పాట్లను ముందు రోజే వెళ్లి పరిశీలించు కోవాలని, సాఫీగా దరఖాస్తులు స్వీకరించేలా ఏర్పాట్లను పర్యవేక్షించాలని, టామ్ టామ్, ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజలకు తెలిసేలా కార్యాచరణ ఉండాలని తెలిపారు.

సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా పరిషత్ సిఇఓ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ పోలీసు కమీషనర్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా పాలన కార్యక్రమాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి

టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాయికుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన" కార్యక్రమాన్ని రేపు తెలంగాణ వ్యాప్తంగా 28న చేపట్టడం జరుగుతున్నందున తుంగతుర్తి నియోజకవర్గం లో ఉన్న ప్రజలందరూ రేపు వారి వారి గ్రామ పంచాయతీ దగ్గర ప్రభుత్వం అమలుచేయబోయే ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా, ఇందులో ఎలాంటి పైరవీలకు తావు లేకుండా, ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా కుల మతాలు పార్టీ లు చూడకుండా అర్హులైన మహాలక్ష్మి, గృహ జ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకాలకు ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అమలు అందజేయాలనేదే మా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు.

విప్లవ కమ్యూనిస్టు పార్టీల ఐక్యతా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

సిపిఐ (ఎం.ఎల్) ప్రజాపంథా

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

దేశంలో బలమైన విప్లవ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం పిసిసి సిపిఐ (ఎం.ఎల్), సిపిఐ(ఎం.ఎల్)ప్రజాపంథా, సిపిఐ (ఎం.ఎల్) రివల్యూషనరి ఇన్సియేటివ్, మూడు విప్లవ కమ్యూనిస్టు పార్టీల వీలీనమవుతున్న సందర్భంగా 2024 మార్చి 3,4,5 తేదీల్లో ఖమ్మంలో జరిగే ఐక్యతా జాతీయ మహా సభలను జయప్రదం చేయాలని సిపిఐ ఎం.ఎల్ ప్రజాపంథా వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. బుధవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో సిపిఐ (ఎం.ఎల్) ప్రజాప్రంథా వరంగల్ జిల్లా కమిటీ సమావేశం కొడెం సారంగం అధ్యక్షతన జరిగింది. అనంతరం కరపత్రాలు ఆవిష్క రించడం జరిగింది. ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ భారత విప్లవోద్యమం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నద న్నారు. మారిన పరిస్థితులను సరిగ్గా అంచనా వేసుకోలేక పోయిందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశ పెట్టుబడిదారీ విధానం విసిరే సవాళ్లను అధిగమించడానికి కమ్యూనిస్టు విప్లవోద్యమం సైతం మార్పులు చేసుకోవాల్సి ఉందన్నారు. ఆ కృషి కొనసాగింపే మూడు పార్టీల ఐక్యత అని అన్నారు. 14 రాష్ట్రాలలో, వివిధ స్థాయిలలో పనిచేసే మూడు పార్టీలు కలిసి చర్చించుకుని ఒక అవగాహన ఏర్పరచుకొని ఐక్యం కావాలని నిర్ణయించుకున్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వదేశీ, విదేశీ కార్పొరేట్ పెట్టుబడిదారి వర్గాల ఆర్థిక దోపిడీకి వత్తాసు పలుకుతూ కుల, మతోన్మాద ఫాసిజన్ని పెంచి పోషిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల భద్రత, ప్రజాస్వామిక హక్కుల రక్షణ, దేశ సంపదకు ప్రమాదకరంగా మారుతున్న మోడీ ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఐక్యంగా అడ్డుకునేందుకు ప్రజలందరూ సిద్ధం కావాలని పిలుపుని చ్చారు. ఈ క్రమంలోనే 2024 మార్చ్ 3, 4, 5 తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో విప్లవ కమ్యూనిస్టు పార్టీల ఐక్యతా మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో బలమైన విప్లవ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి ఈ ఐక్యత సభ ఒక ముందడుగుగా ఉ ంటుందని తెలిపారు. మార్చి మూడున వేలాది మందితో ఖమ్మం నగరంలో మహా ప్రదర్శన, బహిరంగ సభ, మూడు, నాలుగు తేదీలలో జరిగే మహాసభకు దేశవ్యాప్తంగా 500 మంది ప్రతినిధులు హాజరవుతారని వారన్నారు. మూడు విప్లవ పార్టీల ఐక్యత మహాసభ సందర్భంగా జరిగే బహిరంగ సభ, ప్రదర్శనకు వేలాదిగా ప్రజలు ప్రజాస్వామిక వాదులు విప్లవకా రులు అన్ని వర్గాల వారు తరలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా వరంగల్ జిల్లా నాయకులు బొట్ల రాకేష్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, డివిజన్ సహాయ కార్యదర్శి అడ్డూరి రాజు, బుచ్చన్న, దారా లింగన్న, జవహర్ లాల్, మనోహర చారి, రాజేందర్, శేఖర్, అల్లం నారాయణ, బాలు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన దరఖాస్తుల

ఆహ్వాన సదస్సుపై రెండు సమావేశాలు

భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే కుంభం సమీక్ష సమావేశం

భువనగిరిలోనే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

మున్సిపల్ బిఆర్ఎస్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ లు ప్రభుత్వ ప్రజాపాలనపై

మున్సిపల్ పాలక వర్గం పోటీ సమావేశం

ఎమ్మెల్యేకు కమిషనర్ ఇచ్చే గౌరవం ఇదేనా అంటున్న ప్రజలు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 6 గ్యారంటీల ప్రజా పాలన అమలు కోసం చేపట్టనున్న బ్రుహత్తర కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి జిల్లా కేంద్రంలోని వివిధ శాఖల అధికారులతో మున్సిపల్ సమావేశ మందిరంలో బుధవారం సమీక్షా సమా వేశాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి శాఖకు చెందిన అధికారులు ముందుగా ఎమ్మెల్యేతో పరిచ య కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన ప్రభుత్వ అభయహస్తం ద్వారా ప్రకటించే ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం చేపట్టబోయే చర్యలపై సుమారు నాలుగు గంటల పాటు సమావేశం నిర్వహించారు. అధికారులు ఏర్పాటు చేసిన కౌంటర్లో ప్రజల నుండి తీసుకునే దరఖాస్తులు తదితర అంశాలపై సుదీర్ఘంగా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు గురి చేయకూడదని తెలిపారు. అనంతరం భువనగిరి రహదారి బంగ్లాలో పంచాయతీరాజ్ శాఖ డీఈ గిరిదర్ ఇతర అధికారి తో హైదరాబాద్.. హనుమకొండ జాతీయ రహదారి (164) ఔటర్ హైవే రోడ్ లో ఏర్పాటు చేయడంతో పట్టణంలో సాయిబాబా గుడి నుండి హౌసింగ్ బోర్డ్ కాలనీ వరకు 100 ఫీట్ల రోడ్డు విస్తరణలు భాగంగా చేపట్టిన మాస్టర్ ప్లాన్, విధుల వినియోగం పనులలో పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పెండింగ్లో ఉ న్న పనులు ఎప్పటి వరకు పూర్తి చేస్తారని పంచాయతీరాజ్ శాఖ డి ఈ తో అడిగి తెలుసుకున్నారు. అంబేద్కర్ జంక్షన్, మరో రెండు జంక్షన్ల నిర్మాణం కోసం జరిగే వ్యయాన్ని మున్సిపల్ నిధుల నుండి వేయాల్సి ఉందని వారు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో వివరించి నట్లు తెలిసింది. ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి తో పాటు మరో కొందరు పాల్గొన్నారు. ఈ సమయాన భువనగిరి పురపాలక సంఘం టిఆర్ఎస్ పార్టీ చైర్మన్ ఆంజనే యులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, మున్సిపల్ కమిషనర్ గురువారం నుండి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రజా పాలన కార్యక్రమం పై ఎమ్మెల్యే భువనగిరి ఉన్న ఎటువంటి సమాచారం ఇవ్వకుండా. మొబైల్ కొన్ని గంటల ముందు మున్సిపల్ సమావేశాల్లో ఎమ్మెల్యే అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం పోటీగా మరో పోటీ సమావేశాన్ని నిర్వహించడం ఎంత వరకు సబ బని వ్యాఖ్యానిస్తున్నారు. ఐదు సంవత్సరాల అనంతరం విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్ర ప్రదంగా ప్రభుత్వం చేపట్టే ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా అధికారులతో సమావేశం నిర్వహిం చడం, టిఆర్ఎస్ మెజార్టీ కౌన్సిలర్లు నిర్వహించే సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు కూడా పాల్గొనటం, ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి స్థానికంగా ఉన్నప్పటికీ కూడా ఈ సమావేశానికి పిలవక పోవడం పోటీ సమావేశం కాదాఆని భావిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ ఎమ్మెల్యే నిర్వహించిన సమావేశంలో పాల్గొంటారు, మున్సిపల్ పాలకవర్గం, నిర్వహించిన సమావేశ ంలో పాల్గొంటారు, అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇదే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనడం కమిషనర్ ద్వాందనీతి కదాఅని వ్యాఖ్యానిస్తున్నారు. ఇదేమైనా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రోటోకాల్ ప్రకారం ప్రతి కార్యక్రమం ఆయన అధ్యక్షతన జరగవలసిందే నన్న విషయం ఒక అధికారిగా విధులు నిర్వహిస్తున్న కమిషనర్ కు తెలియవా అని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అధికార పార్టీ ఎమ్మెల్యేకు ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం గౌరవ మర్యాదలు భిన్నంగా వ్యవహరిస్తే చర్యలు తప్పని పార్టీ నాయకులు హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తులో పోటీ సమావేశాలు నిర్వహిస్తే సహించేది లేదని పార్టీ నాయకులు అభిప్రాయ పడుతున్నారు.

భువనగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో చోరీ

దొంగల ఆధారాల కోసం రంగ ప్రవేశం చేసిన క్లూస్ టీం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

గత మూడు రోజులుగా ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు రావడంతో భువనగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయ తాళాలు పగలగొట్టి దొంగలు పడ్డారు. యధావిధిగా కార్యాలయ సిబ్బంది చెరువుల అనంతరం కార్యాలయానికి రావడంతో, వేసిన తాళాలు పగలగొట్టి తలుపులు తెరిచి ఉన్నాయి. కార్యాలయంలోపట రికార్డు రూమ్ తాళాలు కూడా పగలగొట్టి ఉన్నాయని సిబ్బంది తెలిపారు. ఈ విషయాన్ని సబ్ రిజిస్టర్ టి శ్రీనివాస్ తో వివరించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీ కి పాల్పడ్డ దొంగలు గుట్కా ను తినే అలవాటు కలిగి ఉన్న వారిని, కార్యాలయం లోపల ఉ మ్మేసి నట్లు ఆనవాళ్లు ఉన్నాయని సిబ్బంది తెలిపారు. వెంటనే కార్యాలయానికి క్లోస్ టీం చేరుకొని దొంగల చేతి గుర్తులను గుర్తించేందుకు సంపుల్స్ సేకరించారు సబ్ రిజిస్టర్ కే శ్రీనివాసులు ను అడిగి ఫిర్యాదు తీసుకున్నారు. కార్యాలయ సిబ్బంది సెలవు పై వెళ్లే సమయాన కార్యాలయంలోని సీసీ కెమెరాలను ఆఫ్ చేసుకోవడంతో కార్యాలయంలో తాళాలను పగలగొట్టి లోపల దూరిన దొంగలను గుర్తుపట్టలేకపోతున్నారు. కార్యాలయంలోని కొన్ని సంవత్సరాల రికార్డులను భద్రపరిచి ఉన్న రికార్డు రూమ్ తాళాలను ఎందుకు పగలగొట్టవచ్చునని అనుమానాలు కలుగుతున్నాయి. భువనగిరి టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

వర్ధమానుకోటలో గడ్డి వాము దగ్ధం

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

గడ్డివాము దగ్ధమైన సంఘటన నాగారం మండలం వర్ధమానుకోట గ్రామం లో బుధవారం చోటు చేసుకుంది. సానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బుర్ర యాదగిరి తన పశువులపాక పక్కనే గడ్డివాము ఉ ండగా ఎవరో గుర్తు లేలియాని వ్యక్తులు నిప్పనించడంతో పూర్తిగా గడ్డి దగ్ధ మైంది. స్థానిక యువకులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వగ సూర్యా పేట్ నుండి ఫైర్ ఇంజన్ వొచ్చి ఫైర్ సిబ్బంది, గ్రామ యువకులు మం టలను పూర్తిగా ఆర్పేశారు. సుమారు గడ్డి విలువ లక్ష రూపాయలు ఉం టుందని రైతు యాదగిరి వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఫైర్ సిబ్బంది ప్రవీణ్, సత్యనారాయణ ,రాకేష్, అప్సర్, విజయ్, గ్రామ యువ కులు వేణు వెంకన్న శ్రీనివాస్ వెంకటేష్ తదితరులు ఉన్నారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 28-12-2023

వీ హెచ్ పి బజరంగ్దళ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద

కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని పెద్దగుల్ల గ్రామంలో బుధవారం మెగా రక్తదాన శిబిరాన్ని, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో 39 మంది వ్యక్తులు రక్తదానం చేయడం జరిగింది. ఈ రక్తం యొక్క ప్రతి బొట్టు, ప్రాణ, అపాయ స్థితిలో ఉన్నటువంటి గర్భిణీ తల్లులకి, యాక్సిడెంట్‌లో గాయపడి, ప్రాణం చివరి సమయములో ఉన్నటువంటి వ్యక్తులకి, నిండు ప్రాణాన్ని కాపాడడానికి ఉపయోగపడుతుందని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి దస్థిరం అన్నారు. ఈ రక్తదాన శిబిరం మాణిక్ ప్రభు మట్ సంస్థాన్ పెద్ద గుల్ల గ్రామ పెద్దల సాకారంతో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రుక్మిణి బాయి, విట్టల్ రావు పటేల్, ఎక్స్ జెడ్పిటిసి మాధవరావు దేశాయ్, బాబుసౌకర్, ఉపసర్పంచ్ గణేష్ పటేల్, ఐ ఆర్ సి ఎస్ డివిజన్ వైస్ చైర్మన్ డాక్టర్ విక్రమ్, జుక్కల్ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, బజరంగ్ దళ్ అధ్యక్షులు కృష్ణ దేశాయ్, జిల్లా విహెచ్పి సహకారదర్శి అశోక్, సహసంయోజక్ బాలాజీ, జుక్కల్ బజరంగ్దళ్ అధ్యక్షులు అవినాష్, బాన్సువాడ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ శివకుమార్ , రఘు , వైద్య బృందం మరియు ఎక్స్ సర్పంచ్ వైశాలితాయ్, సుధాకర్ సెట్, దత్త బసవరాజు అప్ప, తానాజీ, చంద్రకాంత్, మనోజ్, దిగంబర్, కార్యకర్తలందరూ పాల్గొన్నారు.

ఎస్..ఉగ్రం కథనే సలార్‌గా మలిచా

దర్శకుడు ప్రశాంత్ నీల్ వెల్లడి

సలార్ కథ విషయంలో క్లారిటీ ఇచ్చారు దర్శకుడు ప్రశాంత్ నీల్. చాలా రోజులుగా ఆడియన్స్‌ను కన్‌ఫ్యూజ్ చేస్తున్న విషయంపై కుండబద్దలు కొట్టేశారు. సలార్ సినిమా ఎనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఆ మూవీ ప్రశాంత్ నీల్ తొలి చిత్రం ఉగ్రంకు రీమేక్ అన్న టాక్ మొదలైంది. షూటింగ్ సమయంలో ఈ విషయం మీద ఎన్ని వార్తలు వచ్చినా చిత్రయూనిట్ స్పందించలేదు. గత కొద్ది రోజులుగా కొంత మంది రీమేకే అని, మరి కొంత మంది రీమేక్ కాదని కన్ఫ్యూజ్ చేస్తూ వచ్చారు. ÷నైల్‌గా రిలీజ్‌కు కొద్ది గంటల ముందు అసలు విషయం రివీల్ చేశారు దర్శకుడు ప్రశాంత్ నీల్. సలార్ సినిమా ఎనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఆ మూవీ ప్రశాంత్ నీల్ తొలి చిత్రం ఉగ్రంకు రీమేక్ అన్న టాక్ మొదలైంది. షూటింగ్ సమయంలో ఈ విషయం మీద ఎన్ని వార్తలు వచ్చినా చిత్రయూనిట్ స్పందించలేదు. గత కొద్ది రోజులుగా కొంత మంది రీమేకే అని, మరి కొంత మంది రీమేక్ కాదని కన్ఫ్యూజ్ చేస్తూ వచ్చారు. ఫైనల్‌గా రిలీజ్‌కు కొద్ది గంటల ముందు అసలు విషయం రివీల్ చేశారు దర్శకుడు ప్రశాంత్ నీల్. ఎస్... ఉగ్రం కథ, సలార్ కథ ఒకటే అంటూ అసలు విషయం బయట పెట్టారు ప్రశాంత్ నీల్. కానీ మేకింగ్, టేకింగ్, టెక్నికల్ వాల్యూస్ ఇలా ప్రతీ దాంట్లో ఉగ్రంకు సలార్‌కు చాలా డిఫరెన్స్ ఉంటుందని చెప్పారు. జస్ట్ ఆ కథలో సోల్ మాత్రమే తీసుకొని ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్‌ల స్థాయికి తగ్గట్టుగా కొత్త ట్రీట్మెంట్‌తో సలార్‌ను రూపొందించానని చెప్పారు. ఎన్నో కథలు సిద్ధంగా ఉన్న సలార్‌కు ఉగ్రం కథనే ఎంచుకోవాడానికి రీజన్ ఏంటో కూడా చెప్పారు ప్రశాంత్ నీల్. ఉగ్రం ఆయన తొలి సినిమా, అలాగే ఆ సినిమా విషయంలో ఎన్నో ఇబ్బందులు ఫేస్ చేశారు ప్రశాంత్ నీల్. ఆ సినిమా మేకింగ్ కోసం నాలుగేళ్లు కష్టపడ్డారు. రిలీజ్ విషయంలోనూ సమస్యలు ఎదురయ్యాయి. రిలీజ్ తరువాత సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చినా.. పైరసీ కారణంగా సినిమా అనుకున్న స్థాయిలో పెర్ఫామ్ చేయలేదు. అందుకే మరోసారి ఆ కథ సత్తా ఎంటో చూపించాలన్న ఉద్దేశంతో అదే పాయింట్‌తో సలార్‌ను రూపొందించానని చెప్పారు.

ఫిబ్రవరి 2న బ్యాండ్ మేళం

సుహాస్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' కు రిలీజ్ డేట్ ఫిక్సయింది. ఈ సినిమాలో మ్యారేజ్ బ్యాండ్ లీడర్ మల్లి క్యారెక్టర్‌లో సుహాస్ కనిపించనున్నారు. 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమా దుశ్యంత్ కటికినేని దర్శకత్వంలో తెరకెక్కుతోంది. కామెడీ డ్రామా నేపథ్యంలో రూపుదిద్దుకుంటోన్న ఈ 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమా విడుదల తేదీని తాజాగా మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాను ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలుపుతూ ఓ ఆసక్తికరమైన పిక్‌ని మేకర్స్ వదిలారు. ఈ పిక్‌లో గుండుతో ఉన్న సుహాస్.. అద్దం ముందు నిలబడినట్లుగా చూపించారు. అయితే అద్దంలో మాత్రం జుట్టుతో ఉన్నట్లుగా కనిపిస్తుండటం చూస్తుంటే.. ఇదే సినిమాకు కీ పాయింట్ అనేది అర్థమవుతోంది. వైవిధ్యమైన కథా కథనాలతో తెరకెక్కిన ఈ 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమా థియేటర్స్‌లో ఆడియెన్స్‌కు యూనిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఇస్తుందని చిత్రబృందం ఆశిస్తోంది.-

12ననే గుంటూరు కారం రిలీజ్

కొత్త పోస్టర్‌తో క్లారిటీ ఇచ్చిన యూనిట్

సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన లో అతడు, ఖలేజా చిత్రాల తర్వాత ముచ్చటగా తెరకెక్కుతున్న మూడవ చిత్రం గుంటూరుకారం. సినిమా మొదలైన దగ్గరి నుంచి నిత్యం వార్తల్లో నిలుస్తూ వస్తున్న ఈ సినిమా నుంచి తాజాగా పోస్టర్స్ విడుదల చేసి సినిమాపై అంచనాలను మరింతగా పెంచేశారు. ఫ్యామిలీ యాక్షన్ ఎంట్‌టైనర్‌గా వస్తున్నఈ సినిమాను త్రివిక్రమ్ సొంత బ్యానర్ హారిక హాసిని క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది.

శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా, రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం, హైపర్ ఆది, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తుండగా తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన రెండో పాట ఏం బాగోలేదంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోవడంతో ఈ పాటకు లిరిక్స్ అందించిన రామజోగయ్య శాస్త్రి వంటి వారు సామాజిక మాధ్యమం ఎక్స్‌కు గుడ్‌బై చెప్పాల్సి వచ్చింది. అదేవిధంగా ఈ విషయంలో నిర్మాత చేసిన ఓ ట్వీట్ తీవ్ర వివాదానికి దారి తీయగా అఖరుకు మహేశ్‌బాబు ఎంట్రీ అయి యూనిట్‌పై ఆసహనం వ్యక్తం చేసినట్టు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఆ వార్తలన్నింటికీ పుల్‌స్టాప్ పెడుతూ చిత్ర యూనిట్ రెండు రోజుల క్రితం శ్రీలీలతో కలిసి మహేశ్ మాస్ డ్యాన్స్ పాటకు సంబంధించిన ఫొటో విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. అప్పటి వరకు సినిమాపై వస్తున్న నెగిటివిటీని తగ్గించింది. తాజాగా బుధవారం ఉదయం గుంటూరు కారం సినిమా నుంచి మహేశ్‌బాబు స్టైలిష్ లుక్స్ పోస్టర్స్‌ని విడుదల చేసి జనవరి 12న వస్తున్నాం అంటూ ప్రకటించారు. తాజాగా విడుదల చేసిన పోస్టర్స్‌తో సినిమాపై హైప్ పెంచుతూనే అభిమానుల్లో క్రేజ్ తీసుకు వచ్చే ప్రయత్నం చేశారు. అంతేగాక ఈ లుక్స్ విడుదల చేయడం ద్వారా సినిమా ప్రమోషన్స్ మొదలు పెట్టినట్టు తెలుస్తుంది.

ఈగిల్‌లో కొత్త రవితేజను చూస్తారు

రవితేజ, శ్రీలీల జంటగా నటించిన 'ధమాకా' చిత్రం విడుదలై ఏడాది పూర్తయింది. నక్కిన త్రినాథరావు దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. అలాగే తన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై రవితేజ హీరోగా ఆయన నిర్మించిన 'ఈగల్' చిత్రం సంక్రాంతి సందర్భంగా జనవరి 13న విడుదల కానుంది. ఈ సందర్భంగా రవితేజ 'ఈగల్' సినిమా గురించి మాట్లాడుతూ 'కార్తీక్‌ను ఛాయాగ్రాహకుడిగా చూశాం. ఈ సినిమాతో దర్శకుడిగా చూస్తాం. ఇందులో కొత్త రవితేజ కనిపిస్తాడు. అలాగే హీరోయిన్ కావ్యా థాపర్ కూడా. దేవ్ జాంద్ చాలా మంచి సంగీతం ఇచ్చాడు. తను గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నా. విశ్వప్రసాద్‌గారితో ప్రయాణం కొనసాగుతుంది' అన్నారు రవితేజ. 'ఈ ఏడాది రెండు వైవిధ్యమైన చిత్రాలు చేశాను. ఒకటి 'ధమాకా', మరొకటి 'ఈగల్'. రెండింటిలో ఒకరే హీరో అయినా ఇద్దరు భిన్నమైన నటులతో పని చేసినట్లు అనిపించింది. 'ధమాకా' నాకు డిఫరెంట్ ఫిల్మ్. దానికి భిన్నమైన చిత్రం 'ఈగల్'. ఈ అవకాశం ఇచ్చిన రవితేజగారికి, నిర్మాతలు విశ్వప్రసాద్, వివేక్‌గార్లకు కృతజ్ఞతలు' అని చెప్పారు దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని. 'గత ఏడాదిని బ్లాక్ బస్టర్‌తో ఎండ్ చేశాం. కొత్త సంవత్సరాన్ని మరో బ్లాక్ బస్టర్‌తో మొదలుపెడతాం. 'ఈగల్' మంచి ఎంటర్‌టైనర్. రవితేజగారి బిగ్ మాస్ అవతార్‌తో చాలా అద్భుతంగా ఉంటుంది' అన్నారు విశ్వప్రసాద్.

బార్బీ లాల్‌గా కాజల్

ముంబై నుంచి వచ్చి తెలుగులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది కాజల్ అగర్వాల్. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో లీడింగ్ హీరోలతో సినిమాలు చేస్తూ వన్ ఆఫ్ ది టాప్ హీరోయిన్‌గా తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. పక్కా ప్రొఫెషనల్‌గా ఉండే ఈ భామ సెకండ్ ఇన్సింగ్స్‌లో కూడా ఏ మాత్రం తగ్గదేలే అంటోంది. ఇటీవలే స్లీవ్ లెస్ టాప్‌లో సంప్రదాయ చీరకట్టులో ధగ ధగ మెరుస్తున్న స్టిల్స్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తున్నాయి. తాజాగా ఈ కలువ కండ్ల సుందరి బార్బీ డాళ్‌గా మారిపోయింది. గ్రే షార్ట్, బ్లూ టాప్‌లో హళయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. కాజల్ అగర్వాల్ ఈజ్ బ్యాక్ అన్నట్టుగా ఉన్న తాజా స్టిల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. 2023లో భగవంత్ కేసరి సినిమాతో సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకుంది కాజల్. ఈ భామ ప్రస్తుతం శంకర్-కమల్ హాసన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇండియన్ 2లో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ బ్యూటీ మరోవైపు హిందీలో ఉమ, తెలుగులో సత్యభామ సినిమాల్లో నటిస్తోంది. మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఇండియన్ 2లో తన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయిందని, సత్యభామ కోసం లేట్‌నైట్ షూట్స్‌కు వెళ్తున్నానని ఇటీవలే చిట్‌చాట్‌లో చెప్పిన విషయం తెలిసిందే.

డెవిల్ దర్శకుడిని మార్చేశారు

ఆవేదనతో లేఖ రాసిన నవీన్ మేడారం

బింబిసార లాంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత నందమూరి కల్యాణ్‌రామ్ నుంచి వస్తున్న తాజా చిత్రం డెవిల్. ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ఉపశీర్షిక. ఈ చిత్రానికి అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్నాడు. డిసెంబర్ 29న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాకు మొదట నవీన్ మేడారం దర్శకత్వం వహించిన విషయం తెలిసిందే. అనూహ్యంగా అతడి పేరును తీసేసి ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తున్న అభిషేక్ నామా పేరు దర్శకుడిగా పోస్టర్‌లో ఉంది. ఇక విడుదలకు ఇంకా రెండు రోజులు ఉంది అనగా.. ఈ వివాదంపై తాజాగా నవీన్ మేడారం ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. డెవిల్ సినిమాకు ప్రాణం పోసేందుకు నేను మూడేళ్లకు పైగా కష్టపడ్డాను. మొదట కాన్సెప్ట్ ఆ తర్వాత స్క్రిప్ట్, కాస్ట్యూమ్స్ ఎంపిక చేసుకోవడం, లొకేషన్స్, సెట్స్ ఇలా ప్రతి అంశంలో నా ప్రమేయం ఉంది. డెవిల్ చిత్రాన్ని మొత్తం నేను 105 రోజుల పాటు వైజాగ్, కరైకుడి, హైదరాబాద్ లాంటి లొకేషన్స్ లో చిత్రీకరించాను. కేవలం చిన్న ప్యాచ్ వర్క్ మాత్రం నేను చేయలేదు. డెవిల్ పూర్తిగా నా క్రియేషన్. నాకు ఇది కేవలం ప్రాజెక్ట్ కాదు, ఇది నా బిడ్డ, ఎవరు ఏమి చెప్పినా, ఇది నవీన్ మేడారం సినిమా. ఇన్ని రోజులపాటు నేను ఓపికతో సైలెంట్ గా ఉన్నాను. నా మౌనాన్ని కొందరు చేతకాని తనంగా భావించారు. ఇప్పుడు చెబుతున్నా డెవిల్ చిత్రం తెరకెక్కించే సమయంలో నేను ఎలాంటి తప్పు చేయలేదు. అహంకారం, దురాశతో తీసుకున్న కొన్ని నిర్ణయాల ఫలితంగానే నేడు ఇలాంటి వివాదం మొదలైంది. ఇటీవల ప్రచురితమవుతోన్న కథనాల్లో చెప్పినట్లు.. సినిమా, లేదా చిత్రబృందానికి సంబంధించిన ఏ వ్యక్తిపైనా నేను చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదు. నేను తీసిన సినిమాకు దర్శకుడిగా నాకు క్రెడిట్ ఇవ్వనందుకు ఎంతో బాధపడుతున్నా. కానీ డెవిల్ చిత్రం వల్ల నాకు వచ్చిన అనుభవం, ప్రతిభ, కాన్ఫిడెన్స్ నాతోనే ఉంటాయి. కళ్యాణ్‌రామ్ సార్ 'డెవిల్' కోసం ఎంతో శ్రమించారు. ఈ సినిమా కోసం నాకు అండగా నిలిచిన కళ్యాణ్‌రామ్ సార్‌కి, ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు. 'డెవిల్' బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం నాకు ఉంది, డిసెంబర్ 29, 2023న అందరూ థియేటర్లలో సినిమాను చూడాలని కోరుతున్నాను. ప్రస్తుతం నా ఫోకస్ అంతా నా కెరీర్ పైనే ఉంటుంది. నేను కొత్త సినిమాకు సంతకం చేశాను. త్వరలో వివరాలను ప్రకటిస్తాను. ధన్యవాదాలు అంటూ నవీన్ మేడారం రాసుకోచ్చాడు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 28-12-2023

ఆఫ్గాన్ సిరీస్‌కి 'టీ 20 కెప్టెన్' రోహిత్ శర్మ!

కెప్టెన్ రోహిత్ శర్మకు ఒక సరికొత్త అవకాశం మళ్లీ తలుపు తట్టేలాగే కనిపిస్తోంది. ఎందుకంటే 2024లో ఆఫ్గానిస్తాన్ తో ప్రారంభమయ్యే టీ 20 సిరీస్ కి హార్దిక్ పాండ్యా దూరమయ్యేలా ఉన్నాడు. అతనింకా గాయం నుంచి కోలుకోలేదు. అలాగే ప్రస్తుతం టీ 20 తాత్కాలిక కెప్టెన్ గా ఉన్న సూర్యకుమార్ యాదవ్ కూడా గాయంతో రెస్ట్ తీసుకుంటున్నాడు. ఈ పరిస్థితుల్లో బీసీసీఐ ముందు మళ్లీ రోహిత్ శర్మ ఒక్కడే కనిపిస్తున్నాడు. ఈ నేపథ్యంలో టీ 20 వరల్డ్ కప్ నకు ముందు ఆటగాళ్లను అంచనా వేసే ఏకైక సిరీస్ గా దీనిని పేర్కొంటున్నారు. మరి రోహిత్ శర్మ ఎలా ఆడతాడు? ఆడిస్తాడు? అనేదానిపై ప్రపంచ కప్ కెప్టెన్సీ ఆధారపడి ఉందని క్రీడా పండితులు పేర్కొంటున్నారు. 2024 , జనవరి 11, 14, 17 తేదీల్లో అఫ్ఘానిస్థాన్ జట్టు మూడు టీ20ల సిరీస్ ఆడేందుకు భారత్‌లో పర్యటించనుంది. మొహాలీ, ఇండోర్, బెంగళూరు వేదికల్లో ఈ మ్యాచ్ లు జరగనున్నాయి. అయితే ఈ సిరీస్‌లో రోహిత్ శర్మతోపాటు విరాట్ కోహ్లి, జస్ప్రీత్ బుమ్రా సైతం బరిలోకి దిగుతారని అంటున్నారు. అదే జరిగితే టీ 20 ప్రపంచకప్ లో కూడా ఆడతారా? అనే చర్చ అప్పుడే మొదలైంది. టీమిండియాకు గాయాల బెడద ఎక్కువైంది. ఇప్పటికే మహ్మద్ షమీ, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, ఇంకా కొత్త ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ అందరూ గాయాలపాలై క్రికెట్ కి దూరంగా ఉన్నారు. రుతురాజ్ వేలికి గాయమైంది. దీంతో అఫ్ఘాన్‌తో సిరీస్‌లో అతడు ఆడే అవకాశాలు తక్కువేనని అంటున్నారు. సూర్యకుమార్ అయితే ఫిబ్రవరి పడుతుందని అంటున్నారు. హార్దిక్ అయితే ఏకంగా ఐపీఎల్ మ్యాచ్ లతో, ముంబై కెప్టెన్ గా రీ ఎంట్రీ ఇస్తాడని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో మరి సీనియర్స్ పరిస్థితేమిటి? అనే ప్రశ్న ఉదయిస్తోంది. అలాగే వారు జట్టులోకి వస్తే జూనియర్స్ మాటేమిటని కూడా అంటున్నారు. ప్రస్తుతం ప్రతిభావంతులు ఎక్కువ కావడంతో టీమ్ ఇండియాలో స్థానం కోసం ఎవరిని ఎంపిక చేయాలనేది టీమ్ మేనేజ్మెంట్ కి పెద్ద తలనొప్పిగా మారింది. అఫ్ఘాన్ తో టీ 20కి భారత జట్టు ఇలా ఉండవచ్చు: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కొహ్లి, జస్ప్రీత్ బుమ్రా, యశస్వి జైశ్వాల్, తిలక్ వర్మ, శ్రేయస్ అయ్యర్, రింకూ సింగ్, రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, జితేశ్ శర్మ, సంజూ శాంసన్, అర్షదీప్ సింగ్, ముకేశ్ కుమార్

రాణించిన రాహుల్..
245 పరుగులకు టీమిండియా ఆలౌట్

సెంచూరియన్ వేదికగా జరుగుతున్న దక్షిణాఫ్రికా-టీమిండియా తొలి టెస్ట్ మ్యాచ్?లో టీమిండియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ కేఎల్ రాహుల్ అద్భుత సెంచరీ చేసి టీమిండియాను కష్టాల నుంచి గట్టెక్కించాడు. కేఎల్ రాహుల్ 137 బంతుల్లో 101 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడి, లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌తో కలిసి జట్టు స్కోరును 245 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ ను అందించాడు. కేఎల్ ఇన్నింగ్స్‌లో 14 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. కేఎల్ రాహుల్ మినహా ఇతర భారత బ్యాట్స్‌మెన్ యాభై పరుగుల మార్కును తాకలేకపోయారు. 208/8 ఓవర్ నైట్ స్కోరుతో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్.. ఈరోజు 37 పరుగులు మాత్రమే చేసి ఆలౌటైంది. 238 పరుగుల స్కోరుపై టీమిండియాకు తొలి దెబ్బ తగిలింది. 22 బంతుల్లో 5 పరుగులు చేసి గెరాల్డ్ కోయెట్జీ వేసిన బంతికి మహ్మద్ సిరాజ్ ఔటయ్యాడు. ఆ తర్వాత.. కేఎల్ రాహుల్ నాంద్రే బెర్గర్ బంతికి పెవిలియన్ బాట పట్టాడు. ఇదిలా ఉంటే.. కేఎల్ రాహుల్ కు సొంతాఫ్రికా గడ్డపై ఇది రెండో సెంచరీ. దక్షిణాఫ్రికా తరఫున కగిసో రబాడ అద్భుత బౌలింగ్ చేశాడు. రబాడ 20 ఓవర్లలో 59 పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు తీశాడు. ఆ తర్వాత.. తొలి టెస్టు ఆడుతున్న నాంద్రే బెర్గర్ 3 వికెట్లు పడగొట్టాడు. మార్కో యూన్సెన్, గెరాల్డ్ కోయెట్జీ తలో వికెట్ తీశారు.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు శుభారంభం దక్కలేదు. నిర్ణీత వ్యవధిలో భారత బ్యాట్స్‌మెన్ పెవిలియన్ బాట పట్టారు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 17 పరుగులు చేశాడు. కెప్టెన్ రోహిత్ శర్మ 5 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. శుభ్‌మన్ గిల్ 2 పరుగులు, విరాట్ కోహ్లీ 38, శ్రేయాస్ అయ్యర్ 31 పరుగులు చేశారు. అయితే ఇప్పుడు భారమంతా భారత బౌలర్లపైనే.. వారు సౌతాఫ్రికా బ్యాటర్లను ఎలా కట్టడి చేస్తారో చూడాలి.

500 వికెట్ల క్లబ్ లో చేరేందుకు
11 వికెట్ల దూరంలో అశ్విన్

37 సంవత్సరాల రవిచంద్రన్ అశ్విన్ కూడా 500 వికెట్ల క్లబ్ లో చేరేందుకు 11 వికెట్ల దూరంలో ఉన్నాడు. మరి తొలిరోజు వరుణుడి ఆటంకం లేకుండా మ్యాచ్ సజావుగా సాగితే రెండు ఇన్నింగ్స్ లో కలిపి 11 వికెట్లు చకచకా తీసేస్తే తను కూడా 500 వికెట్ల క్లబ్ లో చేరుతాడు. భారత క్రికెట్ చరిత్రలో తనకంటూ ఒక పేజీని లిఖించుకుంటాడు.నిజంగా అశ్విన్ అంత ప్రతిభావంతుడైన క్రికెటర్ అయినప్పటికి తనకి రావల్సినంత పేరు రాలేదని అంతా అంటుంటారు. మరి అది అతనికి వరమో, శాపమో తెలీదు కానీ, మిగిలిన క్రికెటర్లలా ఎప్పుడూ మీడియాలో హైలెట్ కాలేదు. అయితే తను కూడా ఎప్పుడూ దానిగురించి ఆలోచించలేదు. తన పనిని తాను సైలంట్ గా చేసుకుంటూ వెళ్లిపోయాడు. ఇప్పుడు 500 వికెట్ల క్లబ్ లో చేరేందుకు కేవలం 11 వికెట్ల దూరంలో ఉండేసరికి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఏమిటి? అశ్విన్ 500 వికెట్లకి దగ్గరలో ఉన్నాడా? అంటున్నారు. 94 టెస్ట్ మ్యాచ్ ల్లోనే అశ్విన్ 489 వికెట్లు తీసుకున్నాడు. అయితే తనకన్నా ముందు మురళీధరన్ (800), షేన్ వార్న్(708), జేమ్స్ అండర్సన్(690), అనిల్ కుంబ్లే(619), స్టువర్ట్ బ్రాడ్(604), గ్లేన్ మెక్‌గ్రాత్(563), వాల్ష్(519), నాథన్ లియోన్ (501) ఉన్నారు. అయితే భారత్ లో చూస్తే మాత్రం అనిల్ కుంబ్లే (619) ఒక్కరే ఉన్నారు. అంటే 500 వికెట్ల క్లబ్ లోకి అశ్విన్ చేరితే రెండో బౌలర్ గా చరిత్ర సృష్టించనున్నాడు. అయితే దురదృష్టం ఏమిటంటే మొదటి టెస్ట్ మ్యాచ్ లో అశ్విన్ కు ఆడే అవకాశం లేనట్టుగానే కనిపిస్తోంది. సెంచూరియన్ పిచ్ పేస్‌కు అనుకూలంగా ఉంటుందని అంటున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియా నలుగురు పేసర్లతో బరిలోకి దిగే అవకాశాలున్నాయి. ఒకవేళ అశ్విన్ ఈ మ్యాచ్ ఆడినా.. 11 వికెట్లు తీయడం అసాధ్యంగానే ఉంది. ఎందుకంటే పేస్ కు అనుకూలించే పిచ్ పై అశ్విన్ స్పిన్ మంత్రం పనిచేయదని అంటున్నారు. ఒకవేళ రెండు టెస్టులు ఆడితే మాత్రం అశ్విన్ కసిగా బౌలింగ్ చేసి రికార్డు సృష్టిస్తాడని నెట్టింట అభిమానులు ఢంకా బజాయించి మరీ చెబుతున్నారు.

కోహ్లీకి ఎక్కువ ప్రాక్టీస్ అవసరం లేదు!

సెంచూరియన్ వేదికగా దక్షిణాఫ్రికాతో మంగళవారం మొదలైన తొలి టెస్టు మ్యాచ్‌లో భారత్ తడబడింది. తొలిరోజు కేఎల్ రాహుల్ (70 బ్యాటింగ్‌బీ 105 బంతుల్లో 10ఐ4, 2ఐ6) జట్టును ఆదుకున్నాడు. అంతకుముందు విరాట్ కోహ్లీ (38బీ 64 బంతుల్లో 5ఐ4) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్‌కు ముందు కోహ్లీ కేవలం ఒక్కసారి మాత్రమే ప్రాక్టీస్‌లో పాల్గొన్నాడు. కుటుంబ ఎమర్జెన్సీ నేపథ్యంలో అంతకుముందు ప్రాక్టీస్ సెషన్స్‌కు దూరమయ్యాడు. అయితే మరింత ప్రాక్టీస్ ఉండుంటే.. కోహ్లీ మరికొన్ని పరుగులు చేసేవాడని అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ పెట్టారు. వీటిపై భారత బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాఠోడ్ స్పందించాడు. విరాట్ కోహ్లీకి ఎక్కువగా ప్రాక్టీస్ అవసరం లేదని బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాఠోడ్ అన్నాడు. 'కోహ్లీ స్థాయికి ఎక్కువగా ప్రాక్టీస్ చేయాల్సిన అవసరం లేదు. దక్షిణాఫ్రికా పిచ్‌లపై అవగాహన తెచ్చుకోవడానికి కోహ్లీకి ఒక్క సెషన్ చాలు. విరాట్ ఇప్పటికే చాలా అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడేశాడు. కొద్ది రోజులు తక్కువ ప్రాక్టీస్ చేస్తే.. ఏమీ కాదు. కోహ్లీ ఎలా ఆడుతాడో మనం ఇప్పటికే చూశాం. అతడి ఆట గురించి ఆందోళన అనవసరం. సెంచూరియన్ మైదానంలో బాగా ఆడాడు. అతడు ఆరు నెలలు రెడ్ బాల్ క్రికెట్‌కు దూరమైనట్లు నాకు అనిపించలేదు' అని రాఠోడ్ పేర్కొన్నాడు. సెంచూరియన్‌లో మంగళవారం ఆరంభం అయిన తొలి టెస్టు మ్యాచ్‌లో నాంద్రే బర్గర్ బౌలింగ్‌లో విరాట్ కోహ్లీ క్యాచ్‌ను టోనీ డి జోర్జి జారవిడిచాడు. లైఫ్ దక్కడంతో కోహ్లీ క్రీజులో పాతుకుపోయాడు. అయితే భారీ స్కోర్ చేయడంలో విరాట్ విఫలమయ్యాడు. దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడా రిప్పర్‌కు బలి అయ్యాడు. లోపలికి దూసుకు వచ్చేలా కనిపించిన బంతిని డ్రైవ్ చేసేందుకు విరాట్ చూడగా.. బంతి బయటకు వెళ్తూ బ్యాట్‌ను ముద్దాడి వికెట్ కీపర్ చేతుల్లో పడింది. అంతకుముందు వరుసగా లోపలకు బంతులు వేసిన రబాడ.. ఈ బంతిని మాత్రం బయటకు వెళ్లేలా వేశాడు. కోహ్లీని టెస్టుల్లో నాలుగోసారి రబాడ బుట్టలో వేసుకున్నాడు.

బాబర్ అజామ్ మరోసారి ఫ్లాప్ షో

మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియా-పాకిస్థాన్ జట్ల మధ్య టెస్టు సిరీస్‌లో రెండో మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లోనూ పాక్ మాజీ కెప్టెన్ బాబర్ అజామ్ ఫ్లాప్ షో మరోసారి కనిపించింది. పాకిస్థాన్ క్రికెట్‌లో గొప్ప బ్యాట్స్‌మెన్‌లలో ఒకరైన బాబర్ ఆజం గత కొన్ని నెలలుగా పేలవ ఫాంతో సతమతమవుతున్నాడు. ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్ టెస్టులోనూ అదే జరిగింది. కష్టాల్లో ఉన్న పాకిస్థాన్ క్రికెట్ జట్టును క్రీజులో నిలబెట్టేందుకు బరిలోకి వచ్చిన బాబర్ ఆజం.. కేవలం ఒక పరుగుకే పెవిలియన్ చేరి ఫ్యాన్స్‌ను మరోసారి తీవ్రంగా నిరాశపరిచాడు. పాట్ కమిన్స్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు తిరిగి వచ్చి, అతని జట్టు పాకిస్థాన్‌ను మరింత కష్టాల్లోకి నెట్టాడు. పాట్ కమిన్స్ బౌలింగ్‌లో బాబర్ ఆజం పెవిలియన్ చేరిన వీడియో సోషల్ మీడియాలో చాలా వేగంగా వైరల్ అవుతోంది. పెర్త్‌లో జరిగిన టెస్ట్ సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లో కూడా బాబర్ అజామ్ బ్యాట్ పనిచేయలేదు. పాకిస్తాన్ 360 పరుగుల భారీ ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. కానీ, మెల్‌బోర్న్‌లో కూడా అదే పరిస్థితి కొనసాగుతోంది. బాబర్ అజామ్ ఈ వికెట్ తరువాత, చాలా మంది ఆస్ట్రేలియా క్రికెట్ అభిమానులు పాక్ మాజీ సారథిపై తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. ఈమేరకు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. బాబర్ ఆజాం కష్టమైన లేదా ఒత్తిడితో కూడిన పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడల్లా విఫలమవుతాడంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే, మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా-పాకిస్థాన్ మధ్య జరుగుతున్న బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్‌లో పాక్ కెప్టెన్ షాన్ మసూద్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడని, ఆస్ట్రేలియా జట్టు 318 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఆస్ట్రేలియా తరపున మార్నస్ లాబుస్‌చాగ్నే అత్యధికంగా 63 పరుగులు చేశాడు. అతను తప్ప ఆస్ట్రేలియా ఆటగాడు ఎవరూ హాఫ్ సెంచరీ చేయలేకపోయారు. అదే సమయంలో రెండో రోజు ఆటముగిసే సరికి పాకిస్తాన్ జట్టు 6 వికెట్లు కోల్పోయి 194 పరుగులు చేసింది. మహ్మద్ రిజ్వాన్(29)తో పాటు అమీర్ జమాల్ (2) క్రీజులో ఉన్నాడు.

మాది ప్రజా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)..

యువతకు ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి, డిసెంబర్ 2024 కల్లా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం తెలిపారు. టీఎస్‌పీఎస్సీ చైర్మెన్, సభ్యులు ఇప్పటికే రాజీనామా చేశారనీ, వారి రాజీనామాలను గవర్నర్ ఆమోదించిన మరుక్షణమే కొత్త చైర్మన్, సభ్యులను నియమిస్తామని పేర్కొన్నారు. చైర్మెన్, సభ్యుల నియామకం తరువాత ఉద్యోగాల భర్తీ పారదర్శకంగా జరుగుతుందన్నారు. నిరుద్యోగులు ఎవరూ ఆందోళన చెందొద్దని సూచించారు. గ్రూప్-2 నిర్వహణపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ప్రజాపాలనకు నోడల్ అధికారులు

కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల వారిగా నోడల్ అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్‌కు కె.నిర్మల, వరంగల్‌కు వాకాటి కరుణ, ఖమ్మంకు రఘునందన్ రావు, మహబూబ్ నగర్‌కు టికె.శ్రీదేవి, కరీంనగర్‌కు శ్రీదేవసేనను నియమించారు. రంగారెడ్డికి ఇ.శ్రీధర్, మెదక్‌కు ఎస్.సంగీత, అదిలాబాద్‌కు ఎం. ప్రశాంతి, నల్గొండకు ఆర్‌వి. కర్నన్, నిజామాబాద్‌కు క్రిష్టినాకు బాధ్యతలు అప్పగించారు. కాగా డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో ప్రజాపాలన కింద ధరఖాస్తులు స్వీకరించనున్నారని తెలిసిందే.

అధైర్య పడకండి..
అన్ని విధాలుగా అండగా ఉంటా

(మొదటి పేజీ తరువాయి)..

సంఘ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డితోపాటు డైరెక్టర్లను అభినందించారు. హరిదాస్‌నగర్‌లో జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు గృహ ప్రవేశానికి హాజరయ్యారు. అక్కడే జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఇ÷-లలెందుల శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలకు హాజరయ్యారు. అదే గ్రామంలో దళిత బంధు పథకం కింద ఏర్పాటు చేసిన 'నయారా' పెట్రోల్ బంక్‌ను ప్రారంభించారు. అక్కడి నుంచి ముస్తాబాద్ మండలం చేరుకుని అయ్యప్ప ఆలయంలో జరిగిన మహాపడి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్పలతో కలిసి సహాపంక్తి భోజనం చేసి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ యూత్ నాయకుడు గుణశేఖర్ సోదరి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అక్కడి నుంచి పోతుగల్‌కు చేరుకుని గ్రామంలో ఇటీవల విద్యుదాఘాతంతో చనిపోయిన హెల్పర్ జంగ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను, గంభీరావుపేట మండలం శ్రీగాధలో పార్టీ సీనియర్ నాయకులు మాణిక్‌రావు, చొక్కారావు కుటుంబ సభ్యులను, మండల కేంద్రంలోని ఎంపీటీసీ దేవేందర్, పార్టీ పట్టణాధ్యక్షుడు వెంకట్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం

హైదరాబాద్,డిసెంబర్27 : తెలంగాణ పోలీసులు డ్రగ్స్, గంజాయి అమ్మకాలు, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. కొత్త సంవ త్సరం వేడుకల ముందు పలుచోట్ల భారీగా గంజాయి పట్టుబడు తోంది. తాజాగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో 80 కేజీల గం జాయిని ఎస్ఓటీ బృందం స్వాధీనం చేసుకుంది. విశాఖపట్నం నుం డి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రకు గంజాయిని తరలిస్తుండగా నిందితులను ఎస్ఓటీ టీం సభ్యులు పట్టుకున్నారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు పోలీసులు చెప్పారు. వారి కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. ఒక కారును సీజ్ చేశారు. నిందితులపై ఔఆఖా యాక్ట్ కింద కేసు నమోదు చేశారు రాజేంద్రనగర్ పోలీసులు. ప్రస్తుతం మాదక ద్రవ్యాల పై తెలంగాణ పోలీస్ శాఖ సీరియస్ గా వ్యవహరిస్తోంది.

ఉత్కంఠ విజయంతో షాకిచ్చిన పెర్త్ స్కాచర్స్

ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ 15వ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. పెర్త్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో మెల్‌బోర్న్ రెనెగేడ్స్, పెర్త్ స్కాచర్స్ తలపడ్డాయి. మెల్‌బోర్న్ జట్టు కెప్టెన్ నిక్ మాడిసన్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. అందుకు తగ్గట్టుగానే ఇన్నింగ్స్ ప్రారంభించిన పెర్త్ స్కాచర్స్ జట్టుకు శుభారంభం లభించలేదు. తొలి ఓవర్ 5వ బంతికి ఓపెనర్ జాక్ క్రాలీ (1), ఆ తర్వాత కూపర్ కొన్నోలీ (0) అవుటయ్యాడు. 4 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన పెర్త్ స్కాచర్స్ జట్టును కెప్టెన్ ఆరోన్ హార్డీ, జోష్ ఇంగ్లిస్ ఆదుకున్నారు. మూడో వికెట్‌కు హార్డీ (57), జోష్ ఇంగ్లిస్ (64) సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పారు. ఆ తర్వాత లారీ ఎవాన్స్ 24 పరుగులు చేసింది. కాగా, జట్టు మొత్తం 150 పరుగుల మార్కును దాటింది. 16 ఓవర్లలో 155 పరుగుల మార్కును దాటిన పెర్త్ స్కాచర్స్ జట్టు భారీ స్కోర్ చేస్తుందని భావించారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066